## గండిపేట, హిమాయత్ సాగర్‌కు పోటెత్తిన వరద

హైదరాబాద్, అక్టోబర్ 6:హైదరాబాద్ నగర శివార్లలో ఉన్న గండిపేట జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు.. వరద పోటెత్తింది. గండిపేట జలాశయం ప్రస్తుత నీటిమట్టం 1789.40 అడుగులు కాగా, పూర్తి స్థాయి నీటిమట్టం 1790 అడుగులు. ఇలాగే వరద ఉధృతి కొనసాగితే క్రస్ట్ గేట్లు ఎత్తే అవకాశం ఉంది.హిమాయత్ సాగర్ జలాశయానికి కూడా వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టు 2 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. హిమాయత్ సాగర్ ప్రస్తుత నీటిమట్టం 1763.50 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1763.35 అడుగులుగా ఉంది. దీంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

# నేటి నిజం


తెలుగు దినపత్రిక
website:www.netinijam.com
E-mail : netinijam93@gmail.com


## దేశ ప్రజల కోసమే బీఆర్ఎస్ : సీఎం కేసీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 6:దేశ ప్రజల కోసమే బీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశామని సీఎం కేసీఆర్ (అఓ ఐఅఖీ) ప్రకటించారు. దేశంలో చాలా పార్టీలకు రాజకీయం క్రీడలా మారిందని దుయ్యబట్టారు. తనకు మాత్రం రాజకీయం ఒక టాస్క్ అని పేర్కొన్నారు. దేశంలో రైతుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమమే ప్రధాన ఎజెండాగా బీఆర్ఎస్ (ఃఖీూ) పనిచేస్తుందని తెలిపారు. ఆహారభద్రత ఉన్న రాష్ట్రంలో ప్రాసెసింగ్ ఫుడ్‌పై ఆధారపడడం సిగ్గుచేటన్నారు. విదేశాల నుంచి ప్రాసెసింగ్ ఫుడ్ దిగుమతి చేసుకోవడం దారుణమని చెప్పారు. మహారాష్ట్ర, కర్ణాటకలోని రైతులకు మేలు జరిగేలా ముందుగా ప్రయత్నిస్తామని కేసీఆర్ ప్రకటించారు.


హైదరాబాద్ శుక్రవారం 7-10-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 56 పేజీలు:6 వెల: రూ.1/-


# కర్ణాటకలో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేస్తాం : కుమారస్వామి



బెంగళూరు, అక్టోబర్ 6:కర్ణాటకలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితితో కలిసి పోటీ చేస్తామని ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జేడీఎస్ నాయకులు కుమారస్వామి పేర్కొన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు కేసీఆర్‌తో కలిసి పని చేస్తారని స్పష్టం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ జాతీయ స్థాయిలో తప్పకుండా ప్రభావం చూపుతుందన్నారు. దేశమంతటా తెలంగాణ పథకాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని కుమారస్వామి అన్నారు. నిన్న తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ సర్వ సభ్య సమావేశానికి కుమారస్వామి హాజరైన సంగతి తెలిసిందే.

టీఆర్ఎస్ పార్టీని భారత్ రాష్ట్ర సమితిగా కేసీఆర్ ప్రకటించిన విషయం విదితమే. ఈ సందర్భంగా జరిగిన పార్టీ సమావేశానికి పార్టీ ప్రజాప్రతినిధులతో పాటు పలు రాష్ట్రాలకు పలువురు నాయకులు పాల్గొని బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించారు.

## ఉక్రెయిన్‌లో ఉన్న జాగ్వార్, చిరుతపులిని తీసుకురండి.. కేంద్రానికి పెట్ లవర్ గిరికుమార్ విజ్ఞప్తి!

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: ఉక్రెయిన్ పై రష్యా దండయాత్ర మొదలై నెలలు గడుస్తోంది. దీంతో ఇప్పటికే భారత్ కు చెందిన పలువురు నిపుణులు, కార్మికులు అక్కడ ఉండలేక తిరిగి వచ్చేస్తున్నారు. ఇదే క్రమంలో ఓ అత్యవసర పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన డాక్టర్ కూడా ఉక్రెయిన్ నుంచి ఉన్నపళంగా తిరిగి వచ్చేశారు. ఆ హడావిడిలో తాను పెంచుకుంటున్న రెండు పెంపుడు జంతువుల్ని అక్కడే వదిలేయాల్సి వచ్చింది. రష్యాతో యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్‌లో ఉన్న ఏపీకి చెందిన ఆర్థోపెడిక్ డాక్టర్ గిరికుమార్ ను అక్కడి సైన్యం యుద్ధ ప్రాంతం నుండి బలవంతంగా బయటకు పంపింది. అప్పుడు తన పెంపుడు జంతువుల్ని స్థానిక రైతు దగ్గర వదిలేసి వచ్చారు.

ఇప్పుడు అక్కడే మిగిలిపోయిన తన పెంపుడు జంతువులైన జాగ్వార్, చిరుతపులిని రక్షించడంలో సాయం చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నారు డాక్టర్? గిరికుమార్?. ఈ చిరుతపులి, జాగ్వార్ రెండూ అరుదైన జాతికి చెందిన జంతువులని తెలిపారు. కైవ్‌లోని భారత రాయబార కార్యాలయం సాయం చేయలేకపోవటంతో ఇక్కడికి చేరుకున్న తర్వాత తనకు సాయం చేయాలని భారత ప్రభుత్వాన్ని ఆయన కోరుతున్నారు.

## సీఎం కేసీఆర్‌ని అభినందించిన పలు రాష్ట్రాల నేతలు, ప్రముఖులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: బీఆర్ఎస్ జాతీయ పార్టీ ఏర్పాటు చేసిన సందర్భంగా గురువారం ప్రగతిభవన్ లో సీఎం కేసీఆర్ ను తమిళనాడు ఎంపీ, ప్రముఖ దళిత నేత, వీసీకే పార్టీ అధినేత, తిరుమావళవన్, వివిధ రాష్ట్రాల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో దళితుల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని, తెలంగాణ స్ఫూర్తి తో దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే హైదరాబాద్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉన్న దళిత సోదరులతో దళిత్ కాంక్లేవ్ నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ కు తమిళనాడు ఎంపీ తిరుమావళవన్ శాలువా కప్పి సన్మానించారు. కాగా, తిరుమావళన్ మాట్లాడుతూ.. తెలంగాణలో దళితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల గురించి తెలుసుకున్నానని, దళితుల కోసం ఇన్ని పథకాలు మరే రాష్ట్రంలోనూ అమలు కావడంలేదని ఆయన ప్రశంసించారు. తెలంగాణలో అమలవుతున్న దళితబంధు గొప్ప పథకమని అభినందించారు. సీఎం కేసీఆర్?ని గారిని కలిసిన వారిలో వివిధ రాష్ట్రాల రైతు నాయకులు రాకేశ్ రఫీక్, అక్షయ్ (ఒడిశా), సీనియర్ జర్నలిస్టు వినీత్ నారాయణ (ఢిల్లీ), సంయుక్త కిసాన్ మోర్చా నాయకుడు గుర్నామ్ సింగ్ (హర్యానా) , మహారాష్ట్ర రైతు నాయకుడు దశరథ్ సావంత్ తదితరులున్నారు.

## ఆయుష్మాన్ భారత్ పథకం పట్ల పౌరుల ప్రతిస్పందన ను శేర్ చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: భారతదేశం లో పౌరులు అందరి కి 5 లక్షల రూపాయల వంతున ఆరోగ్య బీమా రక్షణ ను అందిస్తున్నటువంటి ఆయుష్మాన్ భారత్ పథకం గురించి పౌరుల లో ఒకరు వ్యక్తం చేసిన ప్రతిస్పందన ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శేర్ చేశారు. ఈ పథకం యొక్క లబ్ధి ని యావత్తు భారతదేశం లో ఎక్కడైనా పొందవచ్చును అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

పౌరుల లో ఒకరు చేసిన ట్వీట్ ను ప్రధాన మంత్రి ఉదాహరిస్తూ,

“సంపూర్ణం గా ఉంది ఇది. అదే మాదిరి గా ఏ వ్యక్తి అయినా సరే ఈ పథకం యొక్క ప్రయోజనాన్ని యావత్తు భారతదేశం లో ఎక్కడ అయినా పొందవచ్చు అనే యథార్థం ఏదయితే ఉందో అది కూడా అంతే ముఖ్యమైంది.” అని ట్వీట్ చేశారు.

## ఫేస్‌బుక్‌లో మాస్ లేఆఫ్స్ : 12,000 మంది ఉద్యోగులపై వేటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: మార్క్ జుకర్‌బర్గ్ నేతృత్వంలోని మెటా ఉద్యోగులకు గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. పలు టీముల నుంచి 12,000 మంది వరకూ సరైన సామర్థ్యం కనబరచని ఉద్యోగులను ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా విధుల నుంచి తొలగించవచ్చని ప్రచారం సాగుతోంది. ఫేస్‌బుక్‌లో మాస్ లేఆఫ్స్ వార్త టెకీల్లో గుబులు రేపుతోంది.తాజా నియామకాలను నిలిపివేశామని జుకర్‌బర్గ్ ఇటీవల మెటా ఎర్నింగ్స్ కాల్‌లో తేల్చిచెప్పారు. ఈ అంశంపై కంపెనీ ఎలాంటి వివరాలు వెల్లడించకున్నా ఆశించిన సామర్థ్యం ప్రదర్శించని 15 శాతం మంది ఉద్యోగులపై కంపెనీ వేటు వేస్తుందని అంచనాలు ఊపందుకున్నాయి.రాబోయే వారాల్లో భారీ లేఆఫ్స్‌కు అనుగుణంగా కంపెనీ అడుగులు పడుతున్నాయని చెబుతున్నారు. నియామకాల నిలిపివేత రాబోయే రోజుల్లో లేఆఫ్స్ ఉంటాయని గతంలోనే కంపెనీ సంకేతాలు పంపడంతో సిబ్బందిపై వేటు వార్తలపై ఉద్యోగుల్లో పెద్దగా ఆశ్చర్యం కనిపించడం లేదు. ఇటీవల ఉద్యోగులతో జరిగిన భేటీలో మెటా సీఈవో భవిష్యత్‌లో లేఆఫ్స్‌పై ఉద్యోగులకు హింట్ ఇచ్చారు. వచ్చే ఏడాదిలో సిబ్బంది పెరుగుదలను తగ్గించాలనేది తమ వ్యూహమని జుకర్‌బర్గ్ చెప్పుకొచ్చారు.

## బిలాస్పుర్ ర్యాలీ లో విద్యార్థుల సృజనశీలమైనటువంటి కళాకృతులను ప్రశంసించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: హిమాచల్ ప్రదేశ్ లోని బిలాస్ పుర్ లో ప్రధాన మంత్రి ప్రసంగించిన సందర్భం లో ఇద్దరు విద్యార్థినులు ప్రదర్శించిన సృజనశీలమైన కళాకృత?ల ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శేర్ చేశారు. ఆ విద్యార్థినులు వేసిన చిత్తరువుల కు గాను ప్రధాన మంత్రి వారికి ధన్యవాదాల ను వ్యక్తం చేశారు.

జర్నలిస్టు డాక్టర్ అశ్విని శర్మ చేసిన ఒక ట్వీట్ ను ప్రధాన మంత్రి ఉదాహరిస్తూ,

“సృజనశీలమైన కార్యం.. ఉమంగ్ మరియు పూనమ్.. మీకు ఇవే ధన్యవాదాలు.” అని ఒక ట్వీట్ లో పేర్కొన్నారు.

## బంగారం, వజ్రాలు పొదిగిన రూ . 27 కోట్ల విలువైన వాచ్ స్వాధీనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు అత్యంత ఖరీదైన వాచ్‌ను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా స్మగ్లింగ్ చేస్తున్న ఓ ప్రయాణీకుడిని అరెస్ట్ చేశారు. స్మగ్లింగ్ కేసు నమోదు చేసిన అధికారులు నిందితుడి నుంచి ఏడు అత్యంత ఖరీదైన వాచ్‌లను ఇతర విలువైన వస్తువులను సీజ్ చేశారు.డైమండ్‌లు పొదిగిన గోల్డ్ బ్రాస్‌లెట్‌తో పాటు ఐఫోన్ 14 ప్రొ 256జీబీ స్మార్ట్‌ఫోన్ సహా ఇతర వస్తువులున్నాయి. ఖరీదైన వాచ్‌ల్లో ఓ వాచ్ ధర అత్యంత అధికంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. గోల్డ్, డైమండ్‌లతో పొదిగిన డిజైనర్ పీస్‌గా రూపొందిన వాచ్‌ను అక్టోబర్ 4న సీజ్ చేశారు. దుబాయ్ నుంచి భారత్‌కు చేరుకున్న వ్యక్తి నుంచి ఈ వస్తువులను సీజ్ చేశారు.అడ్వాన్స్‌డ్ పాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఏపీఐఎస్) ప్రొఫైలింగ్ ద్వారా నిందితుడిని పసిగట్టారు. ప్రయాణీకుడిని అదుపులోకి తీసుకుని సోదాలు జరపగా అత్యంత ఖరీదైన ఏడు రిస్ట్ వాచ్‌లు లభించాయి. మొత్తం రూ 28.17 కోట్ల విలువైన వస్తువులను కస్టమ్స్ అధికారులు సీజ్ చేశారు.

## ముంబై ఎయిర్‌పోర్టులో రూ.100 కోట్ల విలువైన హెరాయిన్ పట్టివేత

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: ముంబై విమానాశ్రయంలో భారీ ఎత్తు మత్తు మందు హెరాయిన్ పట్టుబడింది. దీని విలువ రూ.100 కోట్ల కంటే ఎక్కువగా ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. పకడ్బందీ సమాచారం మేరకు మలావీ నుంచి వస్తున్న ప్రయాణికులపై కన్నేసి ఈ మత్తుమందును పట్టుకున్నట్లు తెలుస్తున్నది.

ఆఫ్రికన్ దేశమైన మలావీ నుంచి ఖతార్ మీదుగా ముంబైకి వస్తున్న ఓ ప్రయాణికుడు దేశంలోకి మాదక ద్రవ్యాలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు అందిన కచ్చితమైన సమాచారం మేరకు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కాపు కాశారు. అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు.

మలావీ ప్రయాణికుల లగేజీని తనిఖీ చేయగా ట్రాలీ బ్యాగు కావిటీస్ తయారుచేసి దాచిన 16 కిలోల హెరాయిన్‌ను గుర్తించారు. వారిచ్చిన సమాచారం మేరకు ఢిల్లీలోని ఒక హోటల్‌లో బస చేసిన ఘనా మహిళను కూడా అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న హెరాయిన్ విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.100 కోట్లకు పైగా ఉంటుందని, ప్రయాణికులను అరెస్ట్ చేయడంతో స్థానిక కోర్టు డీఆర్ఐ కస్టడీకి తరలించింది.

## హైదరాబాద్‌లో పేలుళ్లకు ఉగ్ర కుట్ర.. కేసును టేకప్ చేసుకోనున్న ఎన్ఐఏ

హైదరాబాద్, అక్టోబర్ 6: పోలీసులు క్రాక్ చేసిన ఓ ఉగ్రకుట్రకు సంబంధించిన కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్?ఐఏ) పరిశీలనలోకి వెళ్లనుంది. పాకిస్తాన్ ఐఎస్, ఉగ్రవాద సంస్థ ప్లాన్ చేసిన ఉగ్రదాడి కుట్రను ఈ మధ్యనే హైదరాబాద్ పోలీసులు భగ్నం చేశారు. దీనికి సంబంధించిన నిందుతులను కూడా అరెస్టు చేశారు. హైదరాబాద్ పోలీసులు గత వారం హుమాయూన్‌నగర్‌లోని రాయల్ కాలనీకి చెందిన అబ్దుల్ జాహెద్ (40), మాజ్ హసన్ ఫరూక్ అలియాస్ మాజ్ (29), మలక్‌పేటకు చెందిన మహ్మద్ సమీయుద్దీన్ అలియాస్ మహ్మద్ సమీ (39)ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.ఇప్పుడు పాకిస్థాన్‌లో తలదాచుకున్న హైదరాబాద్ ఉగ్రవాద నిందితులు ముగ్గురు ఫర్హతుల్లా గౌరీ, సిద్దిక్ బిన్ ఉస్మాన్ అలియాస్ రఫీక్ అలియాస్ అబు హంజాలా, అబ్దుల్ మజీద్ అలియాస్ చోటూ కూడా ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. చాలా కాలంగా వీరు భద్రతా సంస్థల రాడార్ నిఘాలో ఉన్నారు.

గత వారం అక్టోబర్ 2న హైదరాబాద్ పోలీసులు జాహెద్, సమీ, మాజ్‌లను అరెస్టు చేసి వీరి నుంచి నాలుగు నాటు బాంబులు, 5.41 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన సమాచారాన్ని ఎన్ఐఏ కోరిందని, అదే విషయాన్ని హైదరాబాద్ పోలీసులు వారితో షేర్ చేసుకున్నట్టు హైదరాబాద్ పోలీసు వర్గాలు తెలిపాయి.

జాహెద్ ఫర్హతుల్లా ఘోరీతో చాట్ చేయడానికి సామి వారి మొబైల్ ఫోన్‌ను ఉపయోగిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అతని కమ్యూనికేషన్ తర్వాత కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సామికి నాలుగు హ్యాండ్ గ్రెనేడ్‌లను అందజేశారు. అతను వాటిని మలక్‌పేటలో జాహెద్‌కు ఇచ్చాడు. ఆ తర్వాత ఓ హోటల్‌లో జాహెద్ అబ్దుల్ సమీ, మాజ్‌లకు ఒక్కో గ్రెనేడ్ ఇచ్చి రెండు గ్రెనేడ్‌లను తన వద్ద ఉంచుకున్నాడని పోలీసులు తెలిపారు.

అంతేకాకుండా పొరుగున ఉన్న మహారాష్ట్రలోని నాందేడ్, తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు హ్యాండ్ గ్రెనేడ్లు, పేలుడు పదార్థాలను సప్లయ్ చేస్తున్న ఈ నలుగురిని మేలో హర్యానా పోలీసులు అరెస్టు చేశారు. కరాటే టీచర్ అబ్దుల్ ఖాదర్ తదితరులపై నిజామాబాద్ పోలీసులు నమోదు చేసిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా కేసును ఇటీవల ఎన్ఐఏ స్వాధీనం చేసుకుంది. ఈ కేసును కూడా ఎన్ఐఏ తమ పరిధిలోకి తీసుకోవాలని భావిస్తోంది. దీంతో తెలంగాణలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

## డబ్ల్యూహెచ్‌వో హెచ్చరిక.. నాలుగు దగ్గు సిరప్‌లపై విచారణ




న్యూఢిల్లీ, అక్టోబర్ 6: ఆఫ్రికా దేశం గాంబియాలో దగ్గు సిరప్ తాగిన 66 మంది చిన్నారులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ సీరియస్‌గా తీసుకుంది. ఈ నేపథ్యంలో హర్యానాలో ఉన్న ఫార్మసీ కంపెనీకి చెందిన నాలుగు రకాలు దగ్గు సిరప్(అనీబీణష్ట్ర ాాఎతీబీజూబ )లపై భారత ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. దగ్గు సిరప్‌ల గురించి డీసీజీఐకి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఫిర్యాదు చేసినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. సెప్టెంబర్ 29వ తేదీన ఈ ఫిర్యాదు అందింది. అయితే ఈ అంశాన్ని తక్షణమే హర్యానా రెగ్యులేటరీ సంస్థతో డీసీజీఐ సంప్రదించింది. ఆ వెంటనే దగ్గు సిరప్‌లపై విచారణకు ప్రభుత్వం ఆదేశించింది.

హర్యానాలోని సోనిపట్‌లో ఉన్న మైడాన్ ఫార్మసీ కంపెనీలో దగ్గు సిరప్‌ల ఉత్పత్తి జరుగుతోంది. అయితే గాంబియాకు ఈ కంపెనీ నుంచే సిరప్‌లు ఎగుమితి అయినట్లు తెలుస్తోంది. కానీ ఇప్పటి వరకు ఆ కంపెనీ ఈ ఘటన పట్ల స్పందించలేదు. పశ్చిమ ఆఫ్రికాలో ఆ సిరప్‌లను డిస్ట్రిబ్యూట్ చేసి ఉంటారని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. ఈ సిరప్‌లు ఇతర దేశాలకు వెళ్లకుండా ఉండేందుకు ముందస్తుగా ఆ సంస్థ హెచ్చరిక జారీ చేసింది.

గాంబియాలో మృతిచెందిన 66 మంది చిన్నారులు నాలుగు రకాల దగ్గు సిరప్‌లు వాడినట్లు తెలుస్తోంది. అయితే ఆ సిరప్‌లు వాడడం వల్ల చిన్నారుల్లో తీవ్రమైన కిడ్నీ గాయాలైనట్లు తేల్చారు. ఈ విషయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అధనమ్ గెబ్రియాసిస్ తెలిపారు. ప్రొమిథజైన్ ఓరల్ సొల్యూషన్, కోఫెక్సమాలిన్ బేబీ కఫ్ సిరప్, మాకాఫ్ బేబీ కఫ్ సిరప్, మాగ్రిప్ ఎన్ కోల్డ్ సిరప్‌ల వాడకం గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది.

ఈ సిరప్‌లలో డైఇథలీన్ గ్లైకాల్, ఇథలీన్ గ్లైకాల్‌లు మోతాదుకు మించి ఉన్నట్లు గుర్తించారు. ఈ పదార్థాల వల్ల మనుషులకు ప్రమాదం ఉన్నట్లు డబ్ల్యూహెచ్‌వో చీఫ్ తెలిపారు. వీటి వల్ల కడుపు నొప్పి, వాంతులు, విరోచనాలు, మూత్ర విసర్జనలో సమస్యలు, తలనొప్పి, కిడ్నీ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అయితే గాంబియాలో చోటుచేసుకున్న చిన్నారుల మృతి గురించి డబ్ల్యూహెచ్‌వో మాత్రం పూర్తి సమాచారాన్ని వెల్లడించలేదు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్-బలయ్.. హాజరుకానున్న చిరు..

హైదరాబాద్, అక్టోబర్ 6:నేడు 11గంటలకు అలయ్ బలయ్ కార్యక్రమం జరగనుంది. ముఖ్య అతిథిగా గవర్నర్ తమిళిసై హాజరు కానున్నారు. మెగాస్టార్ చిరంజీవి సహా.. సినీ, రాజకీయ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ వంటలు రుచి చూపించనున్నారు. బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో అలయ్ బలయ్ కార్యక్రమం జరుగుతోంది. 2005లో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని గవర్నర్ బండారు దత్తాత్రేయ మెదలుపెట్టారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత

హైదరాబాద్, అక్టోబర్ 6:శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టుబడింది. దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ప్రయాణికులను కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈక్రమంలో ముగ్గురి వద్ద అక్రమంగా తరలిస్తున్న 7 కిలోల బంగారాన్ని గుర్తించారు. దీంతో గోల్డును స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. బంగారాన్ని కడ్డీల రూపంలో తరలిస్తున్నారని, దాని విలువ రూ.3.50 కోట్లకుపైగా ఉంటుందని అధికారుల వెల్లడించారు. ప్రయాణికులను అదుపులోకి తీసుకుని విచామరిస్తున్నామని తెలిపారు.




### చరిత్రలో నేటినిజం



కం॥ విభవమే గలనటు నమటూ
ప్రభలో వెలగాంచు చున్నత్ర శీత నటునిగా
నభసమున నున్న బాలగ
నభినందలనందు కొనిమెన అభిజిత్ సావంత్!!

(అక్టోబర్ 7 అభిజిత్ సావంత్ జననం...)

–రాధశ్రీ
సెల్:9494481210



## తమిళనాడులో విషాదం.. విషాహారం తిన్న ముగ్గురు చిన్నారులు మృతి.. చికిత్స పొందుతున్న 11 మంది

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: తమిళనాడులో విషాదం చోటుచేసుకున్నది. ముగ్గురు చిన్నారులు మృతిచెందగా.. మరో 11 మంది దవాఖానలో చికిత్స పొందుతున్నారు. చిన్నారుల మృతికి విషాహారం తినడమే కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు. బాధిత చిన్నారులంతా తిరుప్పూర్‌లోని వివేకానంద సేవాలయానికి చెందిన వారుగా తెలుస్తున్నది.

తిరుప్పూర్‌లోని వివేకానంద సేవాలయంలో ఉండే చిన్నారులు బుధవారం ఉదయం నిర్వాహకులు ఇచ్చిన ఇడ్లీ, పొంగల్ తిన్న తర్వాత వాంతులు చేసుకున్నారు. వారికి అక్కడే కొన్ని మందులు ఇచ్చి ప్రథమ చికిత్స చేశారు. వీరంతా మధ్యాహ్నం భోజనం కూడా చేయలేదు. అయితే, చిన్నారుల ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో వారిని సమీపంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించడం ప్రారంభించారు. అయితే, అంతకుముందు పరిస్థితి విషమించి ఇద్దరు చనిపోయారు. మరో చిన్నారి దవాఖానకు తరలిస్తుండగా ప్రాణాలు వదిలాడు. ప్రస్తుతం 11 మంది పిల్లలు చికిత్స పొందుతున్నారు. వీరంతా 10–14 ఏండ్ల మధ్య వయస్సు వారే.

చిన్నారులు అస్వస్థతకు గురై చనిపోవడంపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించారు. ఇంతవరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, చిన్నారుల విస్రా శాంపిల్స్ శాస్త్రీయ పరీక్షకు పంపినట్లు పోలీస్ కమిషనర్ ఎస్ ప్రభాకరన్ తెలిపారు. ఈ నివేదిక ఆధారంగా విచారణ జరుపుతామని ఆయన వెల్లడించారు. దవాఖానలో ఉన్న చిన్నారుల ఆరోగ్యం నిలకడగా ఉన్నదని, వారికి ఎలాంటి ప్రమాదం లేదని ఆయన తెలిపారు.

## ఫ్రెంచ్ రచయిత్రికి సాహిత్యంలో నోబెల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: ఫ్రెంచ్ రచయిత్రి అన్నీ ఎర్నాక్స్‌కు ఈ ఏడాది సాహిత్యంలో నోబెల్ దక్కింది. జెండర్, లాంగ్వేజ్, క్లాస్‌కు సంబంధించిన అంశాల్లో ఉన్న విభేదాలపై చాలా స్పష్టమైన రీతిలో ఎర్నాక్స్ అనేక రచనల్లో తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సుమారు 30కి పైగా సాహిత్య రచనలు చేశారామె. 1940లో ఆమె నార్మాండీలోని యెవటోట్‌లో జన్మించారు. చాలా సుదీర్ఘ కాలం నుంచి ఎర్నాక్స్ రచనలు చేస్తున్నారు.

రచన అంటే ఓ రాజకీయ చర్య అని, సామాజిక అసమానతలపై దృష్టి పెట్టడమే అని ఆమె అన్నారు. సమాజ రచనలపై భాషను ఆమె ఓ కత్తిలా వాడుతున్నట్లు నోబెల్ కమిటీ తెలిపింది. సమాజ రుగ్మతలను రూపుమాపేందుకు ఆమె ఈ ఎత్తుగడతో రచనలు చేస్తున్నట్లు కమిటీ అభిప్రాయపడింది.

రచనలను ఓ విముక్తి శక్తిగా భావిస్తోంది అన్నీ ఎర్నాక్స్. ఆమె ఎక్కడా కాంప్రమైజ్ కాదని, చాలా సరళమైన భాషలో రచనలు ఉంటాయని కమిటీ తన ప్రకటనలో పేర్కొన్నది. ఎల్ ఆకుపేషన్ అన్న రచనలో రొమాంటిక్ లవ్ గురించి ఆమె విశ్లేషణ అద్భుతంగా ఉన్నట్లు కమిటీ అభిప్రాయపడింది.

## బీజేపీతో దేశానికి ప్రమాదకరం.. అందుకే టీఆర్ఎస్‌తో కలిసి పోరాటం..

నల్లగొండ, అక్టోబర్ 6: భారతీయ జనతాపార్టీతో దేశానికి పెను ప్రమాదం పొంచి ఉందని సీపీఐ మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో మంత్రి జగదీశ్ రెడ్డితో వామపక్షాల సమావేశం ముగిసిన అనంతరం పల్లా వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మునుగోడు బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలను ఆయన ఉటంకించారు. కేంద్రంలో కొలువుదీరిన ఆ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు పేద ప్రజలకు భారంగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఇటువంటి పరిస్థితుల్లో బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరాన్ని జాతీయ స్థాయిలో గుర్తించమన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా బలహీన పడడంతో టీఆర్ఎస్‌తో కలిసి పని చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో బీజేపీని అడ్డుకునే శక్తి టీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. అందులో భాగంగానే మునుగోడు ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాన్ని పకడ్బందీగా రూపొందించినట్లు పల్లా వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## మాజీ పోలీసు ఆఫీసర్ కాల్పులు.. 31 మంది మృతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: థాయిలాండ్‌లో ఇవాళ కాల్పుల(ష్ట్రజీతీశ్రీజీనిట ాాష్ట్రనీనీబితినిణ) ఘటన చోటుచేసుకున్నది. నార్త్‌ఈస్ట్రన్ ప్రావిన్సులోని చిల్డ్రన్ డే కేర్ సెంటర్‌లో ఈ ఘటన జరిగింది. కాల్పుల్లో సుమారు 31 మంది మరణించినట్లు తెలుస్తోంది. మరణించినవారిలో చిన్నారులు, పెద్దలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సామూహిక కాల్పులకు పాల్పడింది ఓ మాజీ పోలీసు ఆఫీసర్ అని తేల్చారు. అతని కోసం గాలింపు చేపట్టారు. సాయుధుడిని పట్టుకోవాలని ప్రధాని ఆదేశాలు జారీ చేశారు. థాయిలాండ్‌లో సామూహిక కాల్పుల ఘటనలు చాలా అరుదు. కానీ 2020లో ఓ సైనికుడు ఓ ప్రాపర్టీ విషయంలో కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో 29 మంది మరణించారు. 57 మంది గాయపడ్డారు.

## బర్రెలను ఢీకొన్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్.. రైలు ఇంజిన్ డ్యామేజ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురైంది. ముంబై సెంట్రల్ నుంచి గుజరాత్‌లోని గాంధీనగర్‌కు వెళ్తున్న రైలు బర్రెల మందను ఢీకొన్నది. ఇవాళ ఉదయం 11.15 నిమిషాలకు వత్వా స్టేషన్ నుంచి మణినగర్ మధ్య ఉన్న రైల్వేలైన్‌లో ఈ ఘటన జరిగింది. ప్రమాదం వల్ల ఇంజిన్ ముందు భాగం ధ్వంసమైనట్లు పశ్చిమ రైల్వే సీనియర్ పీఆర్వో జేకే జయంత్ తెలిపారు.

వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాని నరేంద్ర మోదీ గత నెలలో ప్రారంభించారు. ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ.. గాంధీ నగర్ నుంచి కాలుపూర్ రైల్వే స్టేషన్(అహ్మదాబాద్) వరకు ప్రయాణించారు. ఈ ఎక్స్‌ప్రెస్ గాంధీ నగర్ ? ముంబై మధ్య సేవలను అందిస్తోంది.ఈ సెమీ హైస్పీడ్ రైలు.. విమానం లాంటి ప్రయాణ అనుభూతిని ఇస్తుంది. దీనికి తోడు గంటకు 180 కి.మీ. గరిష్ట వేగంతో ప్రయాణించే ఈ రైలుకు అత్యాధునిక సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. ముఖ్యంగా కవచ్ (ఐజీలజీఇష్ట్ర) టెక్నాలజీ. రైళ్లు పరస్పరం ఢీకొట్టుకోకుండా నివారించేందుకు దేశీయంగా అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానం ఇది. సాంకేతిక తప్పిదం వల్ల రైళ్లు ఒకే ట్రాక్‌పై వస్తే, వాటి మధ్య కిలోమీటర్ దూరం ఉండగానే.. ఈ వ్యవస్థ హెచ్చరికలు చేసి, రైలు వేగాన్ని ఆటోమేటిగ్గా నియంత్రిస్తుంది.

# యవ్వనంగా, చురుకుగా కనిపించడం ఎలా?

మనలో కొందరు వాస్తవ వయస్సు కన్న యవ్వనంగా కనిపిస్తూ పొరుగు వారికి ఈర్ష్యాజనకంగా వెలిగి పోతుంటారు. మరి కొందరు తమ వయస్సు కన్న వృద్ధులుగా చర్మ ముడతలతో కనిపిస్తారు. 60-ఏండ్ల వాస్తవ వయస్సు కలిగిన నా మిత్రుడిని చూసిన ఇతర మిత్రులు తన వయస్సును 50 ఏండ్లు ఉండవచ్చనా అంచనా వేస్తారు. అదే విధంగా 40-ఏండ్ల అసలు వయస్సు కలిగిన మా బంధువును చూసిన వారందరూ తన వయస్సును 50-ఏండ్లు వరకు ఉండవచ్చని ఊహిస్తారు. ఇలా 30-ఏండ్ల అసలు వయస్సు (క్రానలాజికల్ ఏజ్) ఉన్న యువకుడు ఏళ్ల తరబడి వ్యాయామం చేయకుండా, అధిక కొవ్వులు కలిగిన ఆహార పదార్థాలను తీసుకుంటూ, ఎక్కువ పొగ తాగడం, దురలవాట్లకు బానిసగా ఉన్నట్లయితే అతని జీవసంబంధ వయస్సు (బయలాజికల్ ఏజ్) 30 ఏండ్ల కన్న చాలా అధికంగా కనిపిస్తుందని శాస్త్రపరిశోధనలు తెలుపుతున్నాయి. సాధారణంగా మన పుట్టిన తేదీ ఆధారంగా లెక్కించి చెప్పే వాస్తవ వయస్సును కాలక్రమానుసార వయస్సు(క్రొనలాజికల్ ఏజ్)గా, ఎదుటి వారికి మనం కనిపించే వయస్సును జీవసంబంధ (బయలాజికల్ ఏజ్) వయస్సుగా పిలవడం జరుగుతుంది. ఈ విధంగా వ్యక్తి వాస్తవ వయస్సు కన్న తక్కువ లేదా ఎక్కువ వయస్సు ఉన్నట్లు కనిపించడం సర్వసాధారణం. కొందరు వాస్తవ వయస్సు కన్న యవ్వనంగా, మరి కొందరు అసలు వయస్సు కన్న వృద్ధులుగా కనిపిస్తారు. జన్మ తేదీ ఆధారంగా వాస్తవ కాలక్రమానుసార వయస్సును నిర్ధారిస్తే, బయలాజికల్ ఏజ్ మాత్రం జన్యు మార్పులు (డియన్ఏ మిథైలేషన్), వ్యక్తి జీవనశైలిని బట్టి ఆధారపడి ఉంటుంది.

## వృద్ధాప్యంలో రకాలు:

ప్రతి ఒక్కరు తమ వాస్తవ వయస్సు కన్న యవ్వనంగా కనిపించడానికే ఇష్టపడతారు. మన జీవనయానంలో శరీర అంతర్భాగాలు ఏ పరిమాణంలో డామేజ్ అయ్యాయనే విషయాలను బట్టి మన బయలాజికల్ వయస్సు ఆధారపడి ఉంటుంది. వృద్ధాప్యం మూడు రకాలుగా కనిపిస్తుంది. బయలాజికల్ ఏజింగ్ (శరీర కదలికలు/అవయవ నిర్మాణ ఆధారంగా కనిపించే వయస్సు), మానసిక వృద్ధాప్యం (సైకలాజికల్ ఏజింగ్), సామాజిక వృద్ధాప్యం (సోషల్ ఏజింగ్) అనబడే ఏజింగ్ ప్రక్రియలు ఉన్నాయి. వయస్సు, ఎత్తుకు సరితూగే శరీర బరువు కలిగి ఉండడం, నిత్యం శారీరక వ్యాయామం చేయడం, తరుచుగా వైద్య పరీక్షలు చేసుకుంటూ ఆరోగ్య సూత్రాలను పాటించడం, పండ్లు/కూరగాయలు/ఆకుకూరలు అధికంగా తీసుకోవడం, వృత్తి ఉద్యోగ ఒత్తిడిని తగ్గించుకోవడం, సమతుల జీవనశైలిని పాటించడం, రోజుకు 7 - 8 గంటలు నిద్ర పోవడం లాంటి మంచి అలవాట్లు కలిగిన వారు తక్కువ వయస్సు ఉన్నట్లు కనిపిస్తారు. మెదడులో వచ్చే సహజ మార్పులు, శారీరక చురుకుదనం, మానవ సంబంధాలు, భావోద్వేగాల నియంత్రణలు, ప్రవర్తనలను బట్టి సైకలాజికల్ ఏజింగ్ మారుతుంది. మంచి ఆహారాన్ని తీసుకోవడంతో మెదడు చురుకుదనం పెరుగుతుంది. శారీరక మానసిక ఒత్తిడికి లొంగినపుడు వ్యక్తి అసలు వయస్సు కన్న ఎక్కువగా కనిపిస్తాడు. సామాజిక అలవాట్లు, ప్రవర్తనలో మార్పులు, ఆరోగ్యకర మానవ సంబంధాల నెట్‌వర్క్, ఎల్లవేళల పనిని కల్పించుకొని ఇష్టపడి చేయడం, పరిసరాల పరిశుభ్రత లాంటివి సోషల్ ఏజింగ్‌ను ప్రభావితం చేస్తాయి.

## యవ్వనంగా కనిపించడం ఎలా ?

పుట్టిన తేదీని బట్టి క్రానలాజికల్ ఏజ్‌ను కచ్చితంగా ఏండ్లు, నెలలు, రోజులు, గంటలు, నిమిషాల్లో నిర్ణయించవచ్చు. జీవయాత్రలో శరీర అవయవాలు, చర్మం, ఇతర అవయవ కణజాలాలకు జరిగి నష్టాలను బట్టి బయలాజికల్ ఏజ్ కనిపిస్తుంది. మన శరీరంలోని జన్యువుల్లో మార్పులు, జీవనశైలి, పోషకాహారం, వ్యాధులు లాంటి కారణాలతో బయలాజికల్ ఏజ్ మారుతుంది. మన నిజ వయస్సు కన్న యవ్వనంగా కనిపించడానికి సరైన శారీరక వ్యాయామం చేయుట ద్వారా బిపి, షుగర్, గుండె జబ్బులు, కీళ్ళ నొప్పులకు దూరంగా ఉంటూ యవ్వనంగా కనిపించుట జరుగుతుంది. అధిక బరువు లేదా స్థూలకాయ సమస్యలతో సతమతమయ్యే వారి బయలాజికల్ ఏజ్ ఎక్కువగా కనిపిస్తుంది. పండ్లు, చిక్కుడు గింజలు, అధిక పీచు కలిగిన పదార్థాలు, అల్ప కొవ్వుల ఆహార పదార్థాలు, ఆకుకూరలు, కూరగాయలను అధికంగా తీసుకుంటూ తమ వయస్సు కన్న యవ్వనంగా కనిపించేలా ప్రయత్నం చేయాలి. ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్, సోడా ద్రావణాలు, బేకరీ పదార్థాలు లాంటివి అధికంగా వినియోగించే వారికి వృద్ధాప్యం తొందరగా వస్తుందని అంటున్నారు. జీవితకాలం (లైఫ్‌స్పాన్), ఆరోగ్యకాలం (హెల్త్‌స్పాన్) వేరు వేరు అంశాలుగా భావించాలి. క్రానలాజికల్ వయస్సు పెరిగితే సగటు జీవితకాలం కూడా పెరిగి ఆరోగ్యకర సమాజాన్ని సూచిస్తుంది. ఆరోగ్యకాలం పెరిగితే సమాజంలో ఆరోగ్యం నెలకొని అసలు వయస్సు కన్న యవ్వనంగా కనిపిస్తారు.

## జీవించే కళను నేర్చుకుందాం:

మన వయస్సు కన్న చురుకుగా, చర్మ మెరుపులను కలిగి సక్రమమైన జీవనశైలిని అవలంబిస్తూ, సంపూర్ణ ఆరోగ్యంతో వాస్తవ వయస్సు కన్న యవ్వనంగా కనుపించడానికి ప్రయత్నం చేద్దాం, మనం ఎదుగుతూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం తీసుకుందాం. వయస్సు శరీరానికే అని, మనసుకు కాదని రుజువు చేద్దాం. వాస్తవ వయస్సు అంకెలు మాత్రమే అని, మానసిక ఉత్సాహంతో యవ్వనులుగా జీవించడం ఓ కళ అని తెలుసుకుందాం, మన అసలు వయస్సు కన్న యవ్వనంగా చురుకుదనంతో కదులుతూ జీవితాన్ని పూర్తిగా ఆస్వాదిద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# నేడు భారత్ - అమెరికా స్ట్రాటజిక్ క్లీన్ ఎనర్జీ పార్ట్‌నర్‌షిప్‌పై (యుఎస్ఐఎస్‌సీఈపీ) మంత్రివర్గస్థాయి చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు మరియు గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ హర్దీప్ ఎస్ పూరి 6-11 అక్టోబర్ 2022 వరకు అమెరికా పర్యటన చేయనున్నారు. పర్యటనలో భాగంగా మంత్రి వాషింగ్టన్ డీసీ, అమెరికా హ్యూస్టన్‌లోని అధికారిక మరియు వ్యాపార ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించనున్నారు. వాషింగ్టన్ డీసీలో గౌరవనీయులైన మంత్రి అమెరికా -ఇండియా స్ట్రాటజిక్ క్లీన్ ఎనర్జీ పార్ట్‌నర్‌షిప్ (యుఎస్ఐఎస్‌సీఈపీ) యొక్క మంత్రివర్గ స్థాయి చర్చలలో కూడా మంత్రి పాల్గొననున్నారు. 7 అక్టోబర్ 2022న అమెరికాలోని ఇంధన కార్యదర్శి జెన్నిఫర్ గ్రాన్‌హోమ్‌తో కలిసి ఈ చర్చలను మంత్రి నిర్వహించనున్నారు. ఏప్రిల్ 2021లో వాతావరణంపై జరిగిన లీడర్స్ సమ్మిట్‌లో గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ మరియు అమెరికా అధ్యక్షుడు జో బిడెన్‌లు ప్రకటించిన అమెరికా-ఇండియా క్లైమేట్ అండ్ క్లీన్ ఎనర్జీ ఎజెండా-2030 భాగస్వామ్య ఒప్పందం అనుగుణంగా యుఎస్ఐఎస్‌సీఈపీ పునరుద్ధరించబడింది. ఈ భాగస్వామ్యం శక్తి భద్రత మరియు ఆవిష్కరణలను ముందుకు తీసుకువెళుతుంది; అభివృద్ధి చెందుతున్న క్లీన్ ఎనర్జీ టెక్నాలజీలను పెంచడం; మరియు 5 కీలకమైన స్తంభాల వంటి అంశాల ద్వారా సాంకేతిక పరిష్కారాలను అమలు చేయడానికి సంబంధించినది:

(తి) బాధ్యతాయుతంగా ఆయిల్ మరియు గ్యాస్ సరఫరా (తితి) పవర్ మరియు ఇంధన సామర్థ్యం (తితితి) పునరుత్పాదక శక్తి (తిల) సుస్థిర అభివృద్ధి (ఎ) అత్యాధునిక ఇంధనాలు మరియు సాంకేతికతలు. వాతావరణాన్ని తట్టుకుని నిలిచే మేటి పట్టణ మౌలిక సదుపాయాలపై గౌరవ మంత్రి ప్రపంచ బ్యాంకు అధికారులతో కూడా చర్చిస్తారు.. వాషింగ్టన్ డీసీలో అమెరికా ఇండియా బిజినెస్ కౌన్సిల్‌తో మరియు హ్యూస్టన్‌లో అమెరికా ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్‌తో జరిగే రెండు ఎగ్జిక్యూటివ్ రౌండ్‌టేబుల్స్‌లో కూడా మంత్రి పాల్గొంటారు. గౌరవనీయులైన మంత్రి జూ ఆధారిత ఇంధన సంస్థల అఘి లతో కూడా చర్చలు జరుపుతారు.

అమెరికా కేంద్రంగా పని చేస్తున్న ఇందరన సంస్థల సీఈఓలతో కూడా మంత్రి చర్చలు జరపనున్నారు.

# ఎన్ ఎం సి జి (ఔఓఅఉ) మరియు సహకార భారతి సోనిపట్‌లో 200 మంది రైతులతో 'విశాల్ కిసాన్ సమ్మేళన్' నిర్వహిస్తున్నాయి

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (ఔఓఅఉ) మరియు సహకార్ భారతి 2022 అక్టోబర్ 4వ తేదీన హర్యానాలోని సోనిపట్‌లోని బయాన్‌పూర్ గ్రామంలో నమామి గంగే మరియు అర్థగంగా కార్యక్రమం లో భాగంగా రైతులలో సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించే ప్రచారంలో భాగంగా 'విశాల్ కిసాన్ సమ్మేళన్' వర్క్‌షాప్‌ను నిర్వహించాయి. డైరెక్టర్ జనరల్, ఎన్ ఎం సి జి గంగా బేసిన్ శ్రీ జి. అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన వర్క్‌షాప్‌లో 200 మందికి పైగా రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార భారతి ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, ఎన్ఎంసిజి అధికారులు పాల్గొన్నారు.

డీ జీ, ఎన్ఎంసిజి వర్క్‌షాప్ సందర్భంగా ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు అలాగే 'సహజ వ్యవసాయం' యొక్క ప్రాముఖ్యతను ప్రదర్శించడానికి రోహ్‌తక్ మెయిన్ రోడ్‌లోని బైన్యాపూర్ లెహ్రాడా గ్రామంలోని స్థానిక ప్రజలు ఏర్పాటు చేసిన స్థానిక సేంద్రీయ ఉత్పత్తుల స్టాల్‌ను సందర్శించారు. కురుక్షేత్రలోని గురుకుల పొలాలలో వ్యవసాయ సందర్శన కూడా నిర్వహించబడింది, ఇక్కడ ఎన్ఎంసిజి అధికారులు సహజ వ్యవసాయం కోసం ఉపయోగిస్తున్న వివిధ సాంకేతికతలను గురించి తెలుసుకున్నారు.

2022 ఆగస్టు 19 మరియు సెప్టెంబరు 5న వరుసగా షిర్డీ, మహారాష్ట్ర మరియు ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లలో వర్క్‌షాప్‌లతో సహా గత కొన్ని వారాల్లో గంగా బేసిన్‌లోని రైతులతో ఇది మూడవ అనుసంధాన ప్రక్రియ.

గౌరవనీయ కేంద్ర మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ సమక్షంలో ఎన్ఎంసిజి మరియు సహకార్ భారత్ 16 ఆగస్టు 2022 మధ్య అవగాహన ఒప్పందం (ఓజ) సంతకం చేయబడింది. ప్రజల భాగస్వామ్యం ద్వారా స్థిరమైన మరియు ఆచరణీయమైన ఆర్థికాభివృద్ధిని సాధించడం, అర్థ గంగ లక్ష్యం సాకారం చేయడం కోసం స్థానిక సహకార సంఘాలను నిర్మించడం మరియు బలోపేతం చేయడం ద్వారా ప్రజలను "ఆర్థిక సేతు" ద్వారా నదితో అనుసంధానం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అవగాహన ఒప్పందం లోని కొన్ని ప్రధాన లక్ష్యాలలో ప్రధాన కాలువ పై ఐదు రాష్ట్రాల్లోని 75 గ్రామాలను 'సహకార్ గంగా గ్రాములు'గా గుర్తించడం, గంగా తీరాన ఉన్న రాష్ట్రాల్లోని రైతులు, ఎఫ్‌పిఓలు మరియు సహకార సంస్థలలో సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం మరియు 'మరింత నికర- ఉత్పత్తి' ఒక్కో నీటి బొట్టు ఆదాయం', మార్కెట్ అనుసంధానాలను సృష్టించడం ద్వారా గంగా బ్రాండ్ క్రింద సహజ వ్యవసాయం/సేంద్రీయ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను సులభతరం చేయడం, ఆర్థిక సేతు ద్వారా ప్రజలు-నదుల అనుసంధానాన్ని ప్రోత్సహించడం మొదలైనవి.

డీ జీ, ఎన్ఎంసిజి, శ్రీ జి. అశోక్ కుమార్ సమావేశాన్ని ఉద్దేశించి,దేశంలో ఉద్భవిస్తున్న నీటి కొరత, ముఖ్యంగా భూగర్భజలాల గురించి ఒక అవలోకనాన్ని అందించారు. గౌరవనీయ ప్రధాని ప్రోత్సహించి న సహజ వ్యవసాయంపై 2019లో కాన్పూర్‌లో జరిగిన అర్థ గంగా మొదటి సమావేశంలో, నీటి కొరత మరియు నీటి కలుషిత సమస్యల పరిష్కారానికి, చివరికి గంగా మరియు దాని ఉపనదుల పునరుజ్జీవనానికి దోహదపడిందని ఉద్ఘాటించారు.

"భారతదేశంలో ఆహార భద్రత కోసం 1960 లలో హరిత విప్లవం వచ్చింది, దీనిలో రైతులు అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించారు, మనందరికీ ఆహారం అందించినందుకు ముఖ్యంగా హర్యానా మరియు పంజాబ్ రైతులకు దేశం రుణపడి ఉంది, "అయితే, ఇబ్బందికరం అయినప్పటికీ, ఆ సమయంలో గొట్టపు బావులు మరియు బోరు బావుల వినియోగం కూడా పెరిగింది మరియు వివిధ కారణాల వల్ల కాలువ నీటిపారుదల కంటే భూగర్భ జలాల వెలికితీతకు ప్రాధాన్యత ఇవ్వబడింది" అని శ్రీ కుమార్ చెప్పారు. భూగర్భ జలాల వెలికితీత మరియు సాంకేతికత మరియు క్రిమిసంహారక మందులను విస్తృతంగా ఉపయోగించడం వల్ల నీటి కొరత మరియు కాలుష్యం ఏర్పడిందని మరియు ముఖ్యంగా మనం ప్రకృతితో సంబంధాన్ని కోల్పోయామని శ్రీ కుమార్ తెలిపారు. "స్నేహపూర్వక బ్యాక్టీరియా అంతరించిపోయింది, కాబట్టి వానపాములు మరియు వివిధ వ్యాధులకు దారితీసే పురుగుమందుల వాడకం వల్ల నేల నాణ్యత క్షీణిస్తోంది," అని ఆయన అన్నారు, "దీనిని దృష్టిలో ఉంచుకుని, గౌరవనీయ ప్రధాన మంత్రి, సహజ వ్యవసాయానికి మారడం మరియు నీటి నిర్వహణ మరియు ఆహార సాగు కోసం మన పూర్వీకుల జ్ఞానంపై ఆధారపడటంపై ఉద్ఘాటిస్తున్నారు.

శ్రీ కుమార్ గౌరవ ప్రధాని నమామి గంగే కార్యక్రమం యొక్క అవలోకనాన్ని అందించారు. 2014లో ప్రధానమంత్రి బడ్జెట్‌తో రూ. 20000 కోట్లు కేటయించారు. గంగా నది నీటి నాణ్యతలో నమామి గంగే తెచ్చిన సానుకూల ప్రభావం గురించి మరియు అభివృద్ధి చెందుతున్న జీవవైవిధ్యం గంగా నది యొక్క నిర్మలత మరియు అవిరలత కు నిదర్శనమని ఆయన సమావేశానికి తెలియజేశారు. అర్థ గంగా భావనను వివరిస్తూ, శ్రీ కుమార్ మాట్లాడుతూ, అర్థ్ గంగా లో సహజ వ్యవసాయం అత్యంత ముఖ్యమైన భాగాలలో ఒకటి అని, అందువల్ల, గంగా పరివాహక ప్రాంతం లోని రైతులలో 'సహజ వ్యవసాయాన్ని' పరస్పరం ప్రోత్సహించడానికి ఎన్ఎంసిజి సహకార భారతితో చేతులు కలిపిందని అన్నారు. 'సహజ వ్యవసాయం" ద్వారా 'ప్రతి నీటి బొట్టు కు నికర అధిక ఆదాయం" ఎలా పొందాలనే దానిపై శిక్షణా కార్యక్రమాలు.

శ్రీ కుమార్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్న సమయంలో నేషనల్ వాటర్ మిషన్ ద్వారా చేపట్టిన కొన్ని వినూత్న కార్యక్రమాల గురించి మాట్లాడుతూ,వరి నుండి మంచి లాభం మరియు తక్కువ నీటి వినియోగం కోసం మొక్కజొన్న సాగుకు రైతులను మళ్లించే లక్ష్యంతో 'సాహి ఫసల్' కార్యక్రమంలో భాగంగా కురుక్షేత్రలో 1500 మంది రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వాన నీటిని ఎక్కడ పడితే అక్కడ ఎప్పుడు వర్షిస్తే అప్పుడు ఒడిసి పట్టుకోండి (క్యాచ్ ద రెయిన్: వేర్ ఇట్ ఫాల్స్, వెన్ ఇట్ ఫాల్స్) మరో కార్యక్రమం ప్రారంభించబడింది. 2021 మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా వర్షపు నీటిని ఎక్కడ పడితే అక్కడ నిల్వ చేసుకోవాలని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. మన భావి తరాలకు నీటి భద్రతతో కూడిన భవిష్యత్తును అందించడానికి ఆనకట్టలను నిర్మించే సంప్రదాయ విధానం నుండి వర్షపు నీటి సంరక్షణకు తక్షణం మారాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# అటవీ భూముల కబ్జాపై ఆరోపణలు అవాస్తవం.. మంత్రి పెద్దిరెడ్డి

అమరావతి: అక్టోబర్ 6:అటవీ భూముల కబ్జాపై ఆరోపణలు అవాస్తవమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. అటవీ భూముల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వివాదాస్పద 10వేల ఎకరాలపై విచారణ జరుగుతోందన్నారు. అటవీ, రెవెన్యూ శాఖ అధికారులతో జాయింట్ సర్వే కొనసాగుతోందన్నారు. అటవీ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పన్ను వసూళ్లలో లీకేజీలను అరికట్టాలి.. సీఎం జగన్

అమరావతి: అక్టోబర్ 6:పన్ను వసూళ్లలో లీకేజీలను అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆదాయార్జన శాఖలపై సీఎం జగన్ సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ లో పారదర్శకత కోసం కమిటీ ఏర్పాటు చేశామన్నారు. నాటుసారా తయారీ వృత్తిగా ఉన్న వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపించాలన్నారు. అనుమతులు పొందిన లీజుదారులు మాత్రమే మైనింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# తన ఆస్తి మొత్తాన్ని- జీజీహెచ్ ఆసుపత్రికి రాసిన డాక్టర్



హైదరాబాద్, అక్టోబర్ 6:అమెరికాలో ఉంటోన్న ఓ తెలుగు డాక్టర్ తాను కష్టపడి దాచిన తన యావదాస్తిని గుంటూరు జీజీహెచ్ హాస్పటల్ కి దానంగా ఇచ్చారు. భర్త మూడేళ్ల కిందట చనిపోవడం.. ఆమెకు వారసులు లేకపోవడంతో డాక్టర్ ఉమ గవని తన ఆస్తిని ఆస్పత్రికి ఇచ్చేశారు. మొత్తం రూ.20 కోట్ల ఆస్తిని జీజీహెచ్‌లో కొత్తగా నిర్మిస్తున్న మాతా శిశు సంక్షేమ భవనానికి గవిని ఉమా విరాళం ప్రకటించారు. గుంటూరు జిల్లాకు చెందిన ఉమ గుంటూరు మెడికల్ కాలేజీలో 1965లో మెడిసిన్ చేశారు. ఆ తర్వాత ఉన్నత విద్య పూర్తి చేసి 40 ఏళ్ల క్రితం అమెరికా వెళ్లి.. అక్కడే స్పెషలిస్ట్ డాక్టర్‌గా స్థిరపడ్డారు. అమెరికాలో ఇమ్యునాలజిస్ట్, ఎలర్జీ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్నారు. గత నెలలో డల్లాస్‌లో జరిగిన గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘం, ఉత్తర అమెరికా (జింకానా) 17వ రీ యూనియన్ సమావేశాలకు వెళ్లారు.

ఈ వేదికపై తాను మెడిసిన్ చేసిన జీజీహెచ్‌కు భారీ విరాళం ఇవ్వాలన్న నిర్ణయాన్ని వెల్లడించారు. ఉమ తన తరపున, తన భర్త తరపున వచ్చిన ఆస్తి మొత్తాన్ని ఇచ్చేశారు.మరోవైపు డాక్టర్ ఉమ 2008లో 'జింకానా' అధ్యక్షురాలిగా సేవలందించారు. అంతేకాదు ఈ విరాళంతో నిర్మాణం అవుతున్న జీజీహెచ్‌లోని ఎంసీహెచ్ బ్లాక్‌కు ఆమె పేరును పెడతామని జింకానా సభ్యులు అన్నారు. ఉమ ఈ ప్రతిపాదనను తోసిపుచ్చారు. అలాగే ఆమె భర్త డాక్టర్ కానూరి రామచంద్రరావు పేరును ఈ బ్లాక్‌ను పెట్టాలని నిర్ణయించారు. డాక్టర్ కానూరి రామచంద్రరావు కర్ణాటకలోని గుల్బర్గాలో మెడిసిన్ చేసి, ఎనస్థటిస్ట్‌గా సేవలు అందించారు. మూడేళ్ల కిందట ఆయన కన్నుమూశారు.డాక్టర్ ఉమ తన ఆస్తిని జీజీహెచ్‌కు ఇవ్వడం మాత్రమే కాదు.. ఆమె స్ఫూర్తితో మిగిలిన డాక్టర్లు కూడా తమకు తోచిన విధంగా సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. పూర్వ విద్యార్థులు కూడా విరాళాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని చెబుతున్నారు. మొత్తం మీద డాక్టర్ ఉమ నిర్ణయంపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. గొప్ప నిర్ణయం అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

# వాగులో కారు గల్లంతు.. క్షేమంగా బయటపట్ట దంపతులు..

హైదరాబాద్, అక్టోబర్ 6:తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్ జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.

దీంతో నాగారం వాగులో కారు కొట్టుకుపోయింది. వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో కారు కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కారులో ప్రయాణిస్తున్న భార్యాభర్తలు చెట్టును పట్టుకొని క్షేమంగా ప్రాణాలతో బయటపడ్డారు. కాగా కారు వరదలో కొట్టుకుపోయిన సమాచారం అందుకున్న పోలీసులు జేసీబీ సాయంతో కారుని బయటకు తీశారు.






# జమ్మూ కాశ్మీర్ లో శాంతి నెలకొని రాష్ట్రం అభివృద్ధి సాధించాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆశలు నెరవేరేలా చూసేందుకు పోలీసులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: జమ్మూ కాశ్మీర్ భద్రతా పరిస్థితిని ఈ రోజు శ్రీనగర్ లో జరిగిన సమావేశంలో కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ అమిత్ షా సమీక్షించారు. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ మనోజ్ సిన్హా మరియు సైనిక, సిఏపిఎఫ్, జమ్మూ కాశ్మీర్ పోలీస్ మరియు జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ అధికారులు, కేంద్ర సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.జమ్మూ కాశ్మీర్ లో శాంతి నెలకొని రాష్ట్రం అభివృద్ధి సాధించాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆశలు నెరవేరేలా చూసేందుకు పోలీసులు, భద్రతా సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టాలని శ్రీ అమిత్ షా సూచించారు.

హింసాత్మక కార్యకలాపాలను అరికట్టి శాంతియుత పరిస్థితులు నెలకొనేలా చేస్తున్న భద్రతా సంస్థలు, జమ్మూ కాశ్మీర్ పరిపాలన యంత్రాంగాన్ని హోం శాఖ మంత్రి అభినందించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన 'హర్‌ఘర్‌తిరంగా' కార్యక్రమం రాష్ట్రంలో ఘనంగా జరిగిందని శ్రీ అమిత్ షా అన్నారు.

తీవ్రవాదులు, వేర్పాటువాదులను పూర్తిగా నిర్మూలించేందుకు భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని శ్రీ అమిత్ షా ఆదేశాలు జారీచేశారు. భద్రతా వ్యవస్థ పనితీరును సమావేశంలో శ్రీ అమిత్ షా సమీక్షించారు. భద్రతా వ్యవస్థను పటిష్టం చేసేందుకు గత సమావేశంలో ఆమోదించిన కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరును హోం శాఖ మంత్రి సమీక్షించారు. తీవ్రవాద కార్యక్రమాలను తుదముట్టించి, వేర్పాటు వాద శక్తులను నిర్మూలించడానికి అమలు జరుగుతున్న చర్యల వివరాలను శ్రీ అమిత్ షా కు అధికారులు వివరించారు.

తీవ్రవాదాన్ని తుదముట్టించేందుకు ఖచ్చితమైన మరియు ప్రణాళికాబద్ధమైన ఉగ్రవాద నిరోధక కార్యక్రమాలు చేపట్టాలని భద్రతా బలగాలు మరియు పోలీసులకు హోం శాఖ మంత్రి ఆదేశాలు జారీచేశారు. యుఏపిఏ కింద నమోదైన కేసుల పురోగతిని శ్రీ అమిత్ షా సమీక్షించారు. కేసులను మరింత సమర్థంగా దర్యాప్తు చేసేందుకు దర్యాప్తు సంస్థలు తమ సామర్థ్యాన్ని మరింత మెరుగు పరుచుకోవాలని అన్నారు.

సామాన్య ప్రజల శ్రేయస్సు ను దెబ్బతీసేందుకు జరుగుతున్న ఉగ్రవాద-వేర్పాటువాద ప్రచారానికి సహాయపడే, ప్రోత్సహించే మరియు కొనసాగించే అంశాలతో కూడిన ఉగ్రవాద వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర హోం మంత్రి అన్నారు.

# రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్- మళ్లీ ఉచిత బియ్యం..

హైదరాబాద్, అక్టోబర్ 6:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు ఆదేశాలతో నేటి నుంచి రాష్ట్రంలో మరో విడత ఉచిత బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్నట్లు మంత్రి గంగుల కమలాకర్ చెప్పారు. ఒక మనిషికి 10 కిలోల చొప్పున ఉచిత బియ్యం పంపిణీ చేయనున్నట్లు ఇవాళ విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం 90.01 లక్షల కార్డులు, 283.42 లక్షల లబ్ధిదారులు ఉన్నారని, వీరిలో కేంద్రం కేవలం 54.37 లక్షల కార్డులు, 1.91 కోట్ల మందికి మాత్రమే 5 కిలోల చొప్పున ఉచిత రేషన్ అందజేస్తుందని మంత్రి చెప్పారు. మిగతా 35.64 లక్షల కార్డులు, 91.72 లక్షల మందికి రాష్ట్రమే పూర్తి వ్యయంతో ఉచితంగా రేషన్ సరఫరా చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం మరో మూడు నెలల కాలానికి పీఎంజీకేఏవై పథకాన్ని పొడిగించినందున.. రాష్ట్ర కార్డుదారుల కోసం ప్రభుత్వం 19,057 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అదనంగా సేకరిస్తున్నదని మంత్రి గంగుల తెలిపారు. వీటికి నెలకు 75.75 కోట్ల చొప్పున మూడు నెలల్లో రాష్ట్రం అదనంగా 227.25 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. పీఎంజీకేఏవై మొదలైనప్పటి నుంచి రాష్ట్ర సర్కారు బియ్యం కోసం అదనంగా రూ.1308 కోట్లు ఖర్చు చేసిందని మంత్రి తెలిపారు. ఇవిగాక వలస కూలీలకు రూ.500 చొప్పున, ప్రతి కార్డుకు రూ.1500 చొప్పున రెండు నెలలు అందజేసిన మొత్తం రూ.2,454 కోట్లు అయ్యిందన్నారు.



# బీఎస్ఆర్ పార్టీని స్వాగతిస్తూ మహారాష్ట్రలో సంబురాలు



ఆదిలాబాద్, అక్టోబర్ 6: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దసరా పండుగను పురస్కరించుకొని జాతీయ పార్టీని ఏర్పాటు చేయడాన్ని మహారాష్ట్ర ప్రజలు స్వాగతిస్తూ చెన్నూరు నియోజకవర్గానికి ఆనుకుని ఉన్న మహారాష్ట్రలోని సిరువంచ నియోజకవర్గ యువకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మరాఠీ యువకులు మాట్లాడుతూ.. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి బడుగు బలహీన వర్గాలకు అందుతున్న సక్షేమ పథకాలు కూతవేటు దూరంలో ఉన్న మేము గమనిస్తున్నమని, తమ దేశంలో కేసీఆర్ పాలన వచ్చేలా బీఎస్ఆర్ పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తాం అన్నారు.

# దేవరగట్టులో బన్నీ ఉత్సవం.. కర్రల సమరంలో 50 మందికి గాయాలు



అమరావతి: అక్టోబర్ 6:కర్నూలు జిల్లా దేవరగట్టులో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కర్రల సమరంలో 50 మందికి పైగా గాయపడ్డారు. కర్రల సమరానికి వెళ్తుండగా ఓ బాలుడు చనిపోయాడు. అతడిని కర్నాటకలోని శిరుగుప్పకు చెందిన రవీంద్రనాథ్‌రెడ్డిగా గుర్తించారు. గుండెపోటుతోనే చనిపోయి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

కాగా, దేవరగట్టులోని శ్రీమాళ మల్లేశ్వర స్వామికి ఏటా దసరా రోజున బన్నీ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా జరిగే కర్రల సమరంలో నెరణికి, నెరణికి తండా, కొత్తపేట గ్రామాల ప్రజలు ఒకవైపు.. అరికెర, అరికెర తండా, సులువాయి, ఎల్లార్తి, కురుకుంద, బిలేహాల్, విరుపాపురం గ్రామాల భక్తులు ఇంకోవైపు ఉండి కర్రలతో తలపడతారు.

స్వామి వారి మూర్తులను చేజిక్కించుకునేందుకు ఇరు వర్గాలు కర్రలతో హోరాహోరీగా కర్రలతో సమరం చేస్తారు. ఏళ్లుగా వస్తున్న ఆచారమిది. వర్షం కారణంగా ఈసారి కర్రల సమరం కొంత ఆలస్యంగా ప్రారంభమైంది. అనంతరం జరిగిన సమరంలో 50 మంది గాయపడినట్టు పోలీసులు తెలిపారు. కాగా, కర్రల సమరాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల జిల్లాల నుంచే కాదు, రాష్ట్రాల నుంచి కూడా తరలివస్తారు.

# తిరుమలకు పోటెత్తిన భక్తులు.. దర్శనానికి 24 గంటల సమయం



తిరుమల, అక్టోబర్ 6: తిరుమల కొండపై భక్తులు పోటెత్తారు. వరుస సెలవులు, తమిళుల పెరటాసి మాసం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో తిరుమలలోని అన్ని కం పార్టు మెంట్లు నిండిపోయాయి. వీరికి 24 గంటల్లో దర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వెల్లడించా రు.

వైకుంతం-2 , నారాయణగిరి షెడ్లు భక్తులతో నిండిపోగా శిలాతోరణం వద్దకు భక్తులు సర్వదర్శనం కోసం నిలిచియున్నారు. దర్శన సమయాలను దృష్టిలో పెట్టుకుని భక్తులు తిరుమలకు రావాలని , కంపార్టు మెంట్లు, క్యూ లైన్లో ఉన్న భక్తుల కోసం తాగునీరు, అల్పహారం,చిన్నపిల్లలకు పాలు అందజేస్తున్నామని టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు.

వాహనం బేరర్లకు ఒక్కొక్కరికి రూ. 81,500 కానుకగా అందజేతబ్రహ్మోత్సవాల్లో విధులు నిర్వహించిన వాహనం బేరర్లు, మేళం సిబ్బంది, వేదపారాయణదారులు, జియ్యంగార్ల శిష్య బృందం, పారిశుధ్య కార్మికులు మొత్తం 2500 మంది సిబ్బందికి టీటీడీ కానుకలను వస్త్రబహుమానం అందజేశారు. వాహన బేరర్లకు ప్రత్యేకంగా రూ.64.50 లక్షలను వాహనం బేరర్లకు కానుకగా అందించారు. ఒక్కో వాహనం బేరర్ కు రూ.81,500 కానుకగా అందించారు. తొమ్మిది రోజుల పాటు మలయప్ప స్వామి వివిధ వాహనాలపై ఊరేగిన సందర్భంగా వాటిని మోసిన బేరర్లకు కానుకగా అందజేశారు.

# 11 నుంచి హైదరాబాద్‌లో శ్రీ వేంకటేశ్వర వైభవోత్సవాలు

తిరుమల, అక్టోబర్ 6:తిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామివారికి జరిగే నిత్య, వారసేవలు, ఉత్సవాలను ఇతర ప్రాంతా ల్లోని భక్తులు దర్శించేందుకు వీలుగా టీటీడీ ఆయా ప్రాంతాల్లో వైభవోత్సవాలను నిర్వహిస్తుంది . ఇందులో భాగంగా ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు హైదరాబాద్ ఎన్‌టీఆర్ స్టేడియంలో వైభవోత్సవాలను జరుప నున్నారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులు వైభవోత్సవాల వివరాలను వెల్లడించారు. 10న ఈ ఉత్సవాలకు అంకురార్పణ జరుగుతుందని వివరించారు. ఐదు రోజుల పాటు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిత్య కైంకర్యాలు నిర్వహిస్తామని తెలిపారు. వారపు సేవల్లో భాగంగా అక్టోబరు 11న వసంతోత్సవం, 12న సహస్ర కలశాభిషేకం, 13న తిరుప్పావడ, 14న నిజపాద దర్శనం, 15న సాయంత్రం 6.30 నుంచి 8.30 గంటల వరకు శ్రీనివాస కల్యాణం జరుగుతుందని చెప్పారు.

కార్తీక మాసంలో గత ఏడాది తరహాలో విశాఖపట్నం, కర్నూలు జిల్లా యాగంటిలో కార్తీక దీపోత్సవాలు నిర్వహిస్తామని టీటీడీ అధికారులు వెల్లడించారు. డిసెంబరులో ప్రకాశం జిల్లా ఒంగోలులో, జనవరిలో ఢిల్లీలో శ్రీ వేంకటేశ్వర వైభవోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఉత్తరాయణంలో చెన్నైలోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, జమ్మూలోని శ్రీవారి ఆలయాలకు మహాసంప్రోక్షణ జరుగుతుందని వివరించారు.

# ఈశాన్య సరిహద్దుల ద్వారా అక్రమంగా తరలిస్తున్న రూ.11.65 కోట్ల విలువైన 23.23 కిలోల బంగారాన్ని డీఆర్ఐ స్వాధీనం చేసుకుంది.

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (ఆఖీఎ) ఈశాన్య ప్రాంతంలో బంగ్లాదేశ్ మరియు మయన్మార్ యొక్క ఈశాన్య సరిహద్దుల ద్వారా బంగారం స్మగ్లింగ్‌లో ఊపందుకుందనే విషయం ఇటీవల బంగారం స్వాధీనం చేసుకోవడం ద్వారా నిర్ధారణ అయింది. గతంలో స్మగ్లింగ్ కోసం పలచని సరిహద్దులను ఉపయోగించినప్పటికీ, 2022 సెప్టెంబరులో మాత్రమే 121 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్న 11 కేసులు ఇప్పటికీ స్మగ్లర్లు ఈశాన్య కారిడార్‌ను రహస్య మార్గాలను విస్తృతంగా ఉపయోగిస్తున్నట్లు చూపుతున్నాయి.

నిర్దిష్ట ఇంటెలిజెన్స్‌తో పాటు పాట్నా, ఢిల్లీ మరియు ముంబయిలో మూడు సమన్వయ తనిఖీల్లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (ఆఖీఎ) రూ. 33.40 కోట్ల విలువైన 65.46 కిలోల విదేశీ బంగారాన్ని స్వాధీనం చేసుకుంది. దేశీయ కొరియర్ సరుకులో ఐజ్వాల్ నుంచి ముంబైకి బంగారాన్ని రవాణా చేశారు. బంగారాన్ని గోనె సంచులలో దాచి ఉంచారు.

ఇదే మార్గంలో అక్రమంగా రవాణా చేస్తున్న మరో కేసులో, మయన్మార్ నుంచి అక్రమంగా తరలిస్తున్న సుమారు 23.23 కిలోల బరువున్న రూ.11.65 కోట్లు (సుమారుగా) విలువైన మరో పెద్ద విదేశీ స్మగ్లింగ్ బంగారాన్ని డీ ఆర్ ఐ (ఆఖీఎ) స్వాధీనం చేసుకుంది. విదేశీ బంగారాన్ని మిజోరాంలోని ఛాంఫై-ఐజ్వాల్ నుండి కోల్‌కతా, పశ్చిమ బెంగాల్‌కు వాహనంలో తీసుకెళ్లడం/దాయడం ద్వారా అక్రమంగా రవాణా చేసేందుకు ప్రయత్నిస్తారు. నిషేధిత వస్తువులను అక్రమ రవాణా అరికట్టడానికి, 2022 సెప్టెంబర్ 28 - 29 తేదీలలో సమన్వయ చర్య చేపట్టారు. డీ ఆర్ ఐ అధికారులు సిలిగురి - గౌహతిలను కలిపే హైవేపై నిఘా పెట్టారు. రెండు అనుమానిత వాహనాల్లో ప్రయాణిస్తున్న నలుగురు ప్రయాణికులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. 2 రోజుల పాటు రెండు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత, వాహనం బాడీలో 21 స్థూపాకార ముక్కల రూపంలో దాచిన 23.23 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంలో బంగారం వెనుక చక్రాల వెనుక ఉన్న కుడి మరియు ఎడమ పట్టాలను కలుపుతూ క్రాస్-మెంబర్ మెటల్ పైపు లోపల ప్రత్యేకంగా తయారు చేయబడిన కుహరంలో మరియు రెండు వాహనాలలో నస్పెన్షన్‌కు అమర్చబడింది. స్వాధీనం చేసుకున్న బంగారం మయన్మార్ నుంచి మిజోరాంలోని జోఖౌతార్ సరిహద్దు ద్వారా భారత్‌లోకి అక్రమంగా రవాణా చేయబడింది. ఈ కేసులో ఇప్పటి వరకు నలుగురిని అరెస్టు చేశారు.

ఈ నెలలో మరో 9 కేసుల్లో డీఆర్ఐ వివిధ క్యారియర్‌ల రూపంలో వస్తున్న27 కిలోల స్మగ్లింగ్ బంగారాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకుంది. ఈ నిఘా కొనసాగింపు దేశంలోని ఈశాన్య భాగం నుండి భారతదేశంలోకి విదేశీ బంగారాన్ని స్మగ్లింగ్ చేసే కార్యకలాపాన్ని వెలికి తీయడంలో సహాయపడింది.

# ప్రపంచంలోనే అతిపెద్ద చక్కెర ఉత్పత్తిదారు మరియు వినియోగదారుగా అలాగే ప్రపంచంలో 2వ అతిపెద్ద చక్కెర ఎగుమతిదారుగా ఆవిర్భవించిన భారతదేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: షుగర్ సీజన్ (అక్టోబర్-సెప్టెంబర్) 2021-22లో దేశంలో 5000 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటీ) కంటే ఎక్కువ చెరకు ఉత్పత్తి చేయబడింది. అందులో సుమారు 3574 ఎల్ఎంటీ చెరకుతో చక్కెర మిల్లులు 394 ఎల్ఎంటీ చక్కెరను ఉత్పత్తి చేశాయి. ఇందులో 35 ఎల్ఎంటీ చక్కెరను ఇథనాల్ ఉత్పత్తికి మళ్లించగా, 359 ఎల్ఎంటీ చక్కెరను మిల్లులు ఉత్పత్తి చేశాయి. దీంతో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద చక్కెర ఉత్పత్తిదారుగా మరియు వినియోగదారుగా అలాగే ప్రపంచంలోనే 2వ అతిపెద్ద చక్కెర ఎగుమతిదారుగా అవతరించింది.

ఈ సీజన్ భారతీయ చక్కెర రంగానికి అద్భుతమైన సీజన్‌గా నిరూపించబడింది. చెరకు ఉత్పత్తి, చక్కెర ఉత్పత్తి, చక్కెర ఎగుమతులు, సేకరించిన చెరకు, చెల్లించిన చెరకు బకాయిలు మరియు ఇథనాల్ ఉత్పత్తిలో అన్ని రికార్డులు ఈ సీజన్‌లో నమోదయ్యాయి.

2020-21 వరకు పొడిగించబడిన ఆర్థిక సహాయం లేకుండానే అత్యధికంగా 109.8 ఎల్ఎంటీ ఎగుమతులు చేయడం ఈ సీజన్‌లోని మరో హైలైట్. అంతర్జాతీయ మద్దతు ధరలు మరియు భారత ప్రభుత్వ విధానం భారతీయ చక్కెర పరిశ్రమ యొక్క ఈ ఘనతకు దారితీసింది. ఈ ఎగుమతుల వల్ల రూ.40,000 కోట్ల విదేశీ కరెన్సీ దేశానికి లభించింది.

దేశంలోని వ్యాపారానికి అత్యంత సహాయకారిగా ఉన్న మొత్తం పర్యావరణ వ్యవస్థతో పాటు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులు, చక్కెర మిల్లులు, ఇథనాల్ డిస్టిలరీల సమకాలిక మరియు సహకార ప్రయత్నాల ఫలితమే చక్కెర పరిశ్రమ విజయగాథ. 2018-19 ఆర్థిక ఇబ్బందుల నుంచి 2021-22లో స్వయం సమృద్ధి సాధించే దశకు చక్కెర రంగాన్ని దశలవారీగా నిర్మించడంలో గత 5 సంవత్సరాల నుండి సకాలంలో ప్రభుత్వ జోక్యాలు కీలకంగా మారాయి.

2021-22 చక్కెర సీజన్‌లో చక్కెర మిల్లులు 1.18 లక్షల కోట్ల కంటే ఎక్కువ విలువైన చెరకును సేకరించాయి. భారత ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం (సబ్సిడీ) లేకుండా 1.12 లక్షల కోట్ల కంటే ఎక్కువ చెల్లింపులను విడుదల చేశాయి. ఈ విధంగా చక్కెర సీజన్ ముగింపులో చెరకు బకాయిలు ? 6,000 కోట్ల కంటే తక్కువగా ఉన్నాయి, ఇది ఇప్పటికే 95% చెరకు బకాయిలు క్లియర్ చేయబడిందని సూచిస్తుంది. 2020-21 కోసం 99.9% కంటే ఎక్కువ చెరకు బకాయిలు క్లియర్ చేయబడ్డాయి.

చక్కెర మిల్లులను ఇథనాల్‌కు మళ్లించడానికి మరియు మిగులు చక్కెరను ఎగుమతి చేయడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. తద్వారా చక్కెర మిల్లులు రైతులకు చెరకు బకాయిలను సకాలంలో చెల్లించడానికి మరియు మిల్లులు తమ కార్యకలాపాలను కొనసాగించడానికి మెరుగైన ఆర్థిక పరిస్థితులను కలిగి ఉంటాయి.

గత 5 సంవత్సరాలలో జీవ ఇంధన రంగంగా ఇథనాల్ వృద్ధి చెందడం చక్కెర రంగానికి విస్తారంగా మద్దతునిచ్చింది. 2021-22లో ఇథనాల్ అమ్మకాల ద్వారా చక్కెర మిల్లులు/డిస్టిలరీలు సుమారు ? 18,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాయి. ఇది రైతుల చెరకు బకాయిలను ముందస్తుగా క్లియరెన్స్ చేయడంలో తన పాత్రను పోషించింది. మొలాసిస్/చక్కెర ఆధారిత డిస్టిలరీల ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యం సంవత్సరానికి 605 కోట్ల లీటర్లకు పెరిగింది మరియు ఇథనాల్ బ్లెండింగ్ విత్ పెట్రోల్ (ఈబిపి) కార్యక్రమం కింద 2025 నాటికి 20% బ్లెండింగ్ లక్ష్యాలను చేరుకోవడంలో పురోగతి ఇప్పటికీ కొనసాగుతోంది. కొత్త సీజన్‌లో చక్కెరను ఇథనాల్‌గా మళ్లించడం 35 ఎల్ఎంటీ నుండి 50 ఎల్ఎంటీకి పెరుగుతుందని అంచనా వేయబడింది. దీని వలన చక్కెర మిల్లులకు దాదాపు ? 25,000 కోట్ల ఆదాయం వస్తుంది.

2.5 నెలల పాటు దేశీయ అవసరాలను తీర్చడానికి అవసరమైన 60 ఎల్ఎంటీల చక్కెర నిల్వలు ఉన్నాయి. చక్కెరను ఇథనాల్ మరియు ఎగుమతులకు మళ్లించడం మొత్తం పరిశ్రమ యొక్క విలువ గొలుసును అన్‌లాక్ చేయడానికి దారితీసింది. అలాగే చక్కెర మిల్లుల మెరుగైన ఆర్థిక పరిస్థితులు తదుపరి సీజన్‌లో మరిన్ని ఐచ్ఛిక మిల్లులకు దారితీస్తాయి.

# గొర్రెల పంపిణీలో నగదు బదిలీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

-ఫలించిన జిఎంపిఎస్ పోరాటం

-రాష్ట్రమంతా అమలు చేయాలని డిమాండ్

-జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్.



మహబూబాబాద్, అక్టోబర్ 6:(నేటినిజం ప్రతినిధి): నగదు బదిలీ నిర్ణయం, జిఎంపిఎస్ పోరాట ఫలితమే అని, ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు.

ఈరోజు నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామంలో గ్రామ సొసైటీ అధ్యక్షులు దుబార్ల సాయిలు, సంఘం మండల సహాయ కార్యదర్శి నక్క హరీష్ ల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ పాల్గొనారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ, సంఘం రాష్ట్ర వ్యాప్తంగా చేసిన పోరాట ఫలితంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద మునుగోడు నియోజకవర్గం ఎంపిక చేసింది అని ఆయన అన్నారు,మొదటి విడతలో జరిగిన అక్రమాలను ఎండగడుతూనే నగదు బదిలీ డిమాండ్ పై దశలవారీగా ఉద్యమించిన గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం(జిఎంపిఎస్) చేసిందని ఆయన అన్నారు.

సుమారు 5,800 మంది గొల్ల కురుమల అకౌంట్లలోకి ఎన్నికల కోడ్ రాకముందే మనీ ట్రాన్స్ఫర్ చేయాలని భావిస్తున్నానని ఒక్కొక్కరికి అకౌంటుకి 1.58లక్షల చొప్పున ట్రాన్స్ఫర్ చేసేల ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని వారు అన్నారు. గొల్ల కురుమల లబ్ధిదారులకు

అకౌంట్లను ఫ్రీజింగ్ చేయాలని ఓఖఆూల ద్వారా బ్యాంకులకు ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గమని వారు అన్నారు,రైతుబంధు వలె గొల్ల కురుమలకు విత్ డ్రా చేసుకునే అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదా వారి సంతకాలతో మాత్రమే గొర్రెల అమ్మకందార్లకు డబ్బులు ట్రాన్స్ఫర్ చేసే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఈ నగదు బదిలీ కార్యక్రమం ఒక మునుగోడు కే పరిమితం చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దబోయిన రాజాలు, శోభనబోయిన వెంకన్న, నక్క యకన్న,దుబర్ల మధు,జంగా వీరన్న, జక్కుల యకాంతం చిరబోయిన వెంకన్న, సంగే మల్లయ్య, శోభన బోయిన యాకన్న, వంగ మల్లయ్య, కోల రాములు, శిరబోయిన కొమురయ్య, గణేష్, సంగే కుమార్, నన్నేబోయిన మల్లయ్య, జక్కుల సుధాకర్, శోభనబోయిన హరీష్, ఉడత లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ, సీపీఎం నేతలతో మంత్రి జగదీశ్ రెడ్డి సమావేశం

నల్లగొండ, అక్టోబర్ 6:మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో సీపీఐ, సీపీఎం నేతలతో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మునుగోడు ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. టీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి, దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి, ఉజ్జిని యాదగిరి రావు, సీపీఎం నల్లగొండ, యాదాద్రి జిల్లాల కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జహంగీర్, సీపీఐ నల్లగొండ, యాదాద్రి జిల్లాల కార్యదర్శులు నెల్లికంటి సత్యం, గోదా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కూడా సమావేశంలో పాల్గొన్నారు.



# ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీం (ఇసిఎల్‌జిఎస్)ను సవరించిన డిఎఫ్ఎస్

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: దేశ ఆర్థికాభివృద్ధిలో బలమైన, సమర్థవంతమైన పౌర విమానయాన రంగం కీలకమని గుర్తించిన ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్) ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీం (ఎసిఎల్‌జిఎస్ - అత్యవసర పరపతి శ్రేణి హామీ పథకం)ను మంగళవారం నాడు సవరించింది.

దీని ప్రకారం ఇసిఎల్‌జిఎస్ 3.0 కింద వైమానిక సంస్థలకు గరిష్ట రుణ మొత్తం పొందేందుకు వారి అర్హతను వారి నిధుల ఆధారంగా లేదా నిధియేతర ఆధారిత రుణ బకాయిల్లో 100% పెంచింది. ప్రస్తావించిన తేదీలలో ఆ మొత్తం రూ. 1,500 కోట్లు, లేదా పైన పేర్కొన్న బకాయిలు ఏది తక్కువైతే దానిగానూ పరిగణిస్తారు. కాగా, పై వాటిలో రూ. 500 కోట్లను యజమానుల ఈక్విటీ సహకారం ఆధారంగా గణిస్తారు.

ఇసిఎల్‌జిఎస్ 30.08.2022 నాటి కార్యాచరణ మార్గదర్శకాలు ప్రకారం నిర్దేశించిన అన్ని ఇతర ప్రమాణాల నిబంధనలు, షరతులు యథాతథంగా వర్తిస్తాయి.

ప్రవేశపెట్టిన సవరణలు వారి ప్రస్తుత నగదు ప్రవాహ సమస్యలను అధిగమించడానికి సహేతుకమైన వడ్డీ రట్లకు అవసరమైన అనుషంగిక షరతులు లేని ద్రవ్యాన్ని అందించేందుకు ఉద్దేశించబడ్డాయి.

ఇంతకు ముందు, కేంద్ర ఆర్థిక ఓ కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ 2022-23లో చేసిన ప్రకటనను అమలు చేసేందుకు మార్చి 2022లో, ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీం (ఇసిఎల్‌జిఎస్)ను మార్చి 2022 నుంచి మార్చి 2023వరకు పొడిగించారు.

పౌర విమానయాన రంగం మొత్తం రుణంలో నిధియేతర ఆధారిత రుణాలు అధిక మొత్తంలో ఉండటాన్ని దృష్టిలో పెట్టుకుని, అర్హులైన రుణగ్రహీతలు వారి మొత్తం నిధి, నిధియేతర ఆధారిత రుణ బకాయిలలో 50%వరకు, ఒక్కొక్క రుణ గ్రహీత గరిష్టంగా రూ. 400 కోట్ల వరకు పొందేందుకు అనుమతించారు.

# 11న పెద్దపల్లి జిల్లాలో పోలీస్ స్టేషన్లను ప్రారంభించనున్న హోంమంత్రి



కరీంనగర్, అక్టోబర్ 6 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ హోంమంత్రి మహమూద్ అలీ పెద్దపల్లి జిల్లా పర్యటన ఖరారైంది. ఈనెల 11న పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని ఒకటవ పోలీస్ స్టేషన్ అంతర్గాం పోలీస్ స్టేషన్ల నూతన భవనాలతో పాటు పోలీస్ గెస్ట్ హౌస్ ను హోంమంత్రి ప్రారంభించనున్నారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరవుతారని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ పేర్కొన్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# సమష్టి కృషితో శ్రీవారి బ్రహ్మోత్సవాలు విజయవంతం : టీటీడీ చైర్మన్

తిరుమల, అక్టోబర్ 6: టీటీడీలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, జిల్లా యంత్రాంగం, పోలీసులు, శ్రీవారి సేవకుల సమష్టి కృషి, భక్తుల సహకారంతో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యాయని టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఈవో ఎవి.ధర్మారెడ్డితో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎంతో భక్తిభావంతో వాహనబేరర్లు వాహనాలను మోశారని అభినందించారు.

బ్రహ్మోత్సవాల్లో మొత్తం 5.69 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని వివరించారు.

ఒక్క గరుడసేవనాడే స్వామివారిని 81,318 మంది దర్శించుకోగా, గరుడసేవలో మూడు లక్షల మందికిపైగా భక్తులు పాల్గొన్నారని పేర్కొన్నారు. 24.89 లక్షల లడ్డూలను విక్రయించామని , హుండీ ఆదాయం రూ.20.43 కోట్లు వచ్చిందని తెలిపారు. 2.20 లక్షల మంది తలనీలాలు సమర్పించుకున్నారని చెప్పారు. ఎనిమిది రోజుల పాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాల రోజుల్లో 20.99 లక్షల మందికి భోజనాలు, అల్పాహారం అందించామని చైర్మన్ తెలిపారు.

హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఏడు రాష్ట్రాల నుంచి వచ్చిన 91 కళాబృందాల్లో 1906 మంది కళాకారులు వాహన సేవలతో పాటు తిరుమల, తిరుపతిలో ప్రదర్శించిన కళాకృతులు విశేషంగా అకట్టుకున్నాయని వివరించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి 147 బస్సుల ద్వారా 6,997 మంది వెనుకబడిన పేద వర్గాలవారిని ఉచితంగా తిరుమలకు తీసుకొచ్చి శ్రీవారి మూలమూర్తి దర్శనంతో పాటు వాహనసేవల దర్శనం చేయించామని తెలిపారు.




# బిలాస్‌పూర్ ఎయిమ్స్‌ను సందర్శించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: ప్రధానమంత్రి ఎయిమ్స్ ఆస్పత్రిలోని సి–బ్లాక్‌కు విచ్చేశారు. అక్కడ వారు ఎయిమ్స్ బిలాస్‌పూర్ కు సంబంధించిన 3డి నమూనాను తిలకించి, అక్కడి నుంచి ఎయిమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రిబ్బన్ కత్తిరించి సంస్థను ప్రారంభించారు. ప్రధానమంత్రి సిటిస్కాన్ సెంటర్, ఎమర్జెన్సీ, ట్రామా ఏరియాల మీదుగా వెళ్లి ఆస్పత్రిని చూశారు.

ఎయిమ్స్ బిలాస్ పూర్‌ను జాతికి అంకితం చేయడం ద్వారా దేశంలో ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంలో ప్రధానమంత్రి దార్శనికత ప్రదర్శితమైంది. బిలాస్‌పూర్ ఎయిమ్స్‌కు శంకుస్థాపన కూడా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నే 2017 అక్టోబర్‌లో చేశారు. ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్ష యోజన కేంద్ర ప్రభుత్వ పథకం కింద దీనిని చేపట్టారు.

బిలాస్‌పూర్ ఎయిమ్స్‌ను 1470 కోట్లరూపాయలకు పైగా వ్యయంతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆస్పత్రిగా నిర్మించారు. ఇందులో 18 ప్రత్యేక, 17 సూపర్ స్పెషాలిటీ విభాగాలు, 18 మాడ్యులార్ ఆపరేషన్ థియేటర్లు, 750 పడకలు, 64 ఐసియు బెడ్లు ఉన్నాయి. ఇది 247 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటయింది. ఈ ఆస్పత్రిలో 24 గంటల అత్యవసర సేవలు, డయాలసిస్ సదుపాయాలు, ఆధునిక డయాగ్నస్టిక్ యంత్రాలైన అల్ట్రా సోనోగ్రఫి, సిటిస్కాన్, ఎంఆర్ ఐ వంటి వి ఉన్నాయి. అమృత్ ఫార్మసీ, జన్ ఔషధి కేంద్రాలనూ ఏర్పాటు చేశారు. 30 పడకల ఆయుష్ బ్లాక్ ను కూడా ఏర్పాటు చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో, సుదూర గిరిజన ప్రాంతాలకు ఆరోగ్య సేవలు అందించేందుకు సెంటర్ ఫర్ డిజిటల్ హెల్త్ ను కూడా ఏర్పాటు చేశారు. వైద్య సదుపాయాలు అందుబాటులో లేని కాజా, సలూని, కీలాంగ్ వంటి గిరిజన ప్రాంతాలలో ప్రత్యేక ఆరోగ్య సేవలు అందిచేందుకు హెల్త్ క్యాంపులు నిర్వహించనున్నారు. ఈ ఆస్పత్రి ప్రతి ఏటా వంద మంది ఎంబిబిఎస్ విద్యార్థులను, 60 మంది నర్సింగ్ విద్యార్థులను చేర్చుకుంటుంది.

ప్రధానమంత్రి వెంట హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జైరామ్ ఠాకూర్, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శ్రీ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, కేంద్ర మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్, పలువురు పార్లమెంటు సభ్యులు, బిజెపి జాతీయ అధ్యక్షుడు శ్రీ జగత్ ప్రకాశ్ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాబోయే ప్రధాని కెసిఆర్... గంగాధర్



మహబూబాబాద్, అక్టోబర్ 6:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత రాష్ట్ర సమితి గా మారిన సందర్భంగా పెద్దవంగర మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన గంగాధర్ యాదవ్ ఆధ్వర్యంలో కాబోయే ప్రధాని కెసిఆర్ అని బాణాసంచా కాలుస్తూ నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాటోత్ నెహ్రూ నాయక్, స్థానిక ఎంపిటిసి బానోత్ రవీందర్ నాయక్ , తెరాస నాయకులు పసిలేటి వెంకటరామయ్య,గ్రామ ఉపసర్పంచ్‌గిరగాని ఐలయ్య , తెరాస నాయకులు దంతాలపల్లి సాయిలు,రాచకొండ వెంకన్న,దంతాలపెల్లి నగేష్,గిరగాని రవి,కొడకంటి శీను,దంతాలపల్లి వెంకన్న గంగారపు నాగమల్లు తదితరులు పాల్గొన్నారు..

# బీ(టీ)ఆర్ఎస్ తో దేశంలో విప్లవాత్మక మార్పు : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



ఆదిలాబాద్ , అక్టోబర్ 6:బీ(టీ)ఆర్ఎస్ జాతీయ పార్టీతో దేశంలో విప్లవాత్మక మార్పు రానుందని అటవీ, పర్యావరణ, న్యాయ,దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. గురువారం బోథ్ మండలం ధన్నూరు గ్రామంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నేతృత్వంలో బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, ఇతర ప్రజాప్రతినిధులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 14 సంవత్సరాల పాటు అలుపెరగకుండా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. అనేక అభివృద్ధి , సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా నిలిపారని కొనియాడారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా అమలు కావాలని, కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి రావాలని ఎంతో మంది కోరుకోవడంతో జాతీయ పార్టీని ప్రకటించా రని తెలిపారు. కేసీఆర్ నిర్ణయాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సరిహద్దు మహారాష్ట్రలోని గ్రామాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున స్వాగతిస్తున్నారని చెప్పారు.

తెలంగాణలో రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ కేంద్ర మంత్రులు ఇక్కడ రాజకీయ విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సంధ్యా రాణి, ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచ్ గంగాధర్, ఎంపీటీసీ నారాయణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్, బోథ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# విహారయాత్రలో విషాదం.. రెండు బస్సులు ఢీకొని 9 మంది దుర్మరణం

తిరువనంతపురం, అక్టోబర్ 6: కేరళలోని పాలక్కడ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. విహారయాత్రకు వెళ్లిన విద్యార్థుల బస్సు మరో బస్సును ఢీకొట్టింది. దీంతో 9 మంది దుర్మరణం చెందారు. మరో 38 మంది గాయపడ్డారు. ఎర్నాకుళం జిల్లా మూలంతురుతిలోని ఓ పాఠశాలకు చెందిన 42 మంది విద్యార్థులు, ఐదుగురు ఉపాధ్యాయులు.. ఓ టూరిస్ట్ బస్సులో ఊటీకి విహార యాత్రకు వెళ్లారు. బుధవారం అర్ధరాత్రి 12 గంటల తర్వాత వేగంగా వెళ్తున్న టూరిస్ట్ బస్సు.. కేరళ ఆర్టీసీ బస్సును వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన టూరిస్టు బస్సు రోడ్డుపక్కన ఉన్న కాల్వలోకి పడిపోయింది.

సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సహాయంతో టూరిస్టు బస్సును పైకిలేపారు. కాగా, ఈ ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు, ఓ టీచర్, ఆర్టీసీ బస్సులోని ముగ్గురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతిచెందారని అధికారులు వెల్లడించారు. మరో 38 మంది తీవ్రంగా గాయపడ్డారని, వారిలో 12 మంది పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. ప్రమాద సమయంలో ఆర్టీసీ బస్సులో 49 మంది ఉన్నారని తెలిపారు.

# హిమాచల్ ప్రదేశ్‌లోని లుహ్నూ, బిలాస్‌పూర్‌లలో రూ.3650 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన జాతికి అంకితం చేసిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ జాతీయ రహదారి నం.105పై పింజోర్ నుంచి నలగఢ్ మధ్య 31 కిలోమీటర్ల మేర రూ.1,690 కోట్లతో చేపట్టిన నాలుగు వరుసల రోడ్డు విస్తరణ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. అలాగే బిలాస్‌పూర్లో నిర్మించిన 'ఎయిమ్స్'ను ప్రధాని జాతికి అంకితం చేయడంతోపాటు నలగఢ్‌లో రూ.350 కోట్లతో నిర్మించే వైద్య పరికరాల పార్క్కుకు శంకుస్థాపన చేశారు. మరోవైపు బాండ్లాలో ప్రభుత్వ హైడ్రో ఇంజినీరింగ్ కళాశాలను ప్రధాని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రధానమంత్రి మాట్లాడుతూ– విజయదశమి పర్వదినం నేపథ్యంలో తొలుత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మనం ప్రతినబూనిన 'పంచ ప్రాణ' మార్గంలో పయనించడంలో ప్రతి అవరోధాన్ని అధిగమిస్తూ ముందుకు సాగేవిధంగా ఈ పర్వదినం కొత్త శక్తినిస్తుందని ఆయన అన్నారు. విజయదశమికి హిమాచల్‌లో ఉండగలగడం భవిష్యత్తులో లభించబోయే ప్రతి విజయానికీ శుభసూచకమని ఆయన అన్నారు. కాగా, నేడు బిలాస్‌పూర్‌కు ఆరోగ్యం, విద్య రూపంలో ఒకేసారి ద్వంద్వ బహుమతి లభించిందని ప్రధాని వ్యాఖ్యానించారు. కులు దసరా వేడుకలలో పాల్గొనే అవకాశం లభించడంపై ధన్యవాదాలర్పిస్తూ దేశ సంక్షేమం కోసం భగవాన్ రఘునాథ్ను ప్రార్థిస్తానని పేర్కొన్నారు. లోగడ తనతోపాటు కొందరు సహచరులు కూడా ఈ ప్రాంతంలో ఉంటూ పనిచేశామని నాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. "హిమాచల్ ప్రదేశ్ ప్రగతి పయనంలో భాగస్వామిని కావడం నా అదృష్టం" అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.

హిమాచల్ ప్రదేశ్‌లో కొన్నేళ్లుగా చోటుచేసుకుంటున్న పరిణామాలను ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ– వీటన్నింటికీ ప్రజల ఓటే కారణమని స్పష్టం చేశారు. హిమాచల్‌లో అభివృద్ధి ఘనత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అపార నమ్మకం ఉంచిన ప్రజలకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. విద్య, రోడ్లు, పరిశ్రమలు, ఆస్పత్తులు వంటి సౌకర్యాలు పెద్ద నగరాలకు మాత్రమే పరిమితమనే భావన చాలాకాలం కొనసాగిందని ఆయన అన్నారు. కొండ ప్రాంతాల విషయంలో కనీస సౌకర్యాలు కూడా చిట్టచివరన మాత్రమే వచ్చేవని గుర్తుచేశారు. పర్యవసానంగా దేశ ప్రగతిలో తీవ్ర అసమతౌల్యం ఏర్పడిందని ప్రధాని అన్నారు. హిమాచల్ ప్రజలు ప్రతి చిన్న అవసరానికీ అటు చండీగఢ్ లేదా ఇటు ఢిల్లీ వెళ్లాల్సి వచ్చేదని పేర్కొన్నారు. అయితే, గత 8 ఏళ్లలో ద్వంద్వ చోదక ప్రభుత్వం పరిస్థితులను సమూలంగా మార్చేసిందని చెప్పారు. ఇవాళ ఐఐటీ, ఐఐఎం, ఐఐఐటీ వంటి కేంద్రీయ విశ్వవిద్యాలయాలను కూడా హిమాచల్ ప్రదేశ్ సమకూర్చుకున్నదని ప్రధానమంత్రి అన్నారు. దేశంలో వైద్య విద్యకు సంబంధించి అగ్రస్థానంలోగల 'ఎయిమ్స్' ఇక బిలాస్‌పూర్ కీర్తిని మరింత ఉజ్వలం చేస్తుందని శ్రీ మోదీ అన్నారు. ''గత ఎనిమిదేళ్లలో హిమాచల్ ప్రదేశ్ అభివృద్ధిలో కొత్త శిఖరాలను అధిరోహించింది" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

ప్రభుత్వం పనిచేసే ధోరణి పూర్తిగా మారడాన్ని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే నిర్దిష్ట వ్యవధితో నేడు వాటికి పునాది పడుతుండటమే ఇందుకు నిదర్శనమని ఆయన చెప్పారు. దేశ ప్రగతిలో హిమాచల్ ప్రదేశ్ పాత్రను వివరిస్తూ– 'దేశ రక్షణ'లో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ రాష్ట్రం బిలాస్‌పూర్‌లో కొత్తగా ప్రారంభించిన 'ఎయిమ్స్'తో ఇకపై 'ప్రాణరక్షణ'లోనూ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. కరోనా మహమ్మారి సవాలు విసిరినప్పటికీ 'ఎయిమ్స్' నిర్మాణం సకాలంలో పూర్తి కావడంపై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖతోపాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రధాని అభినందించారు. బల్క్ డ్రగ్స్ పార్కు ఏర్పాటుకు ఎంపికైన మూడు రాష్ట్రాల్లో హిమాచల్ ప్రదేశ్ ఒకటి కావడం గర్వించదగిన తరుణమని ప్రధాని పేర్కొన్నారు. అలాగే వైద్య పరికరాల తయారీ పార్కు కోసం ఎంపిక చేసిన నాలుగు రాష్ట్రాల్లో హిమాచల్‌లో ఒకటి కాగా, ఇందులో భాగంగా నలగఢ్‌లో పార్కుకు శంకుస్థాపన పూర్తయిందన్నారు. "ఇది సాహస వీరుల పుట్టినిల్లు.. దీనికి నేనెంతో రుణపడి ఉంటాను'' అని ప్రధానమంత్రి అన్నారు.

వైద్య పర్యాటక అభివృద్ధికి సంబంధించి హిమాచల్ ప్రదేశ్‌కు అపార అవకాశాలున్నాయని ప్రధానమంత్రి అన్నారు. ఇక్కడి గాలి, పర్యావరణం, ఔషధ మొక్కల లభ్యత వగైరాలన్నీ రాష్ట్ర ఇతోధిక ప్రయోజనాలకు వనరులు కాగలవన్నారు. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజల జీవన సౌలభ్యం దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. ఇందులో భాగంగా మారుమూల ప్రాంతాల్లో ఆస్పత్రుల ఏర్పాటు, తద్వారా వైద్య ఖర్చుల తగ్గింపు ప్రయత్నాల గురించి వివరించారు. ఈ మేరకు 'ఎయిమ్స్' నుంచి జిల్లా ఆస్పత్రులలో ప్రాణరక్షక చికిత్స, గ్రామాల్లో శ్రేయో కేంద్రాలకు నిరంతర సంధానం కోసం తాము కృషి చేస్తున్నామని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం రాష్ట్రంలోని చాలా కుటుంబాలకు ఏటా రూ.5 లక్షలదాకా ఉచిత చికిత్స సదుపాయం అందిస్తోందని తెలిపారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా చికిత్స పొందిన 3 కోట్ల మందిలో హిమాచల్ వాసులు 1.5 లక్షల మంది ఉన్నారని చెప్పారు. ఇక దేశవ్యాప్తంగా ప్రభుత్వం రూ.45,000 కోట్లకుపైగా ఖర్చు చేయడంతో రోగులకు రూ.90,000 కోట్లదాకా ఆదా అయిందని పేర్కొన్నారు.

మన తల్లులు, సోదరీమణులు, కుమార్తెలకు ఆనందం, సౌలభ్యం, గౌరవం, రక్షణ, ఆరోగ్యాన్ని అందించే దిశగా ద్వంద్వ చోదక ప్రభుత్వానికి పునాదులు వేయబడ్డాయని ప్రధానమంత్రి అన్నారు. ''అందరూ ఆత్మగౌరవంతో జీవించాలన్నదే మా ప్రభుత్వ ప్రాధాన్యం" అని ఆయన వ్యాఖ్యానించారు. తల్లులు, సోదరీమణుల సాధికారత కల్పన దిశగా 'ఇంటింటికీ నీరు' కార్యక్రమంసహా ప్రభుత్వం అమలుచేసిన మరుగుదొడ్ల నిర్మాణం, ఉచిత గ్యాస్ కనెక్షన్, శానిటరీ ప్యాడ్ పంపిణీ పథకం, మాతృ వందన యోజన వంటి పథకాల గురించి ఆయన ఏకరవు పెట్టారు. కేంద్ర పథకాలను స్ఫూర్తిమంతంగా, వేగంగా అమలు చేయడమే కాకుండా వాటి పరిధిని విస్తరించడంపై ముఖ్యమంత్రిని, ఆయన బృందాన్ని ప్రధాని అభినందించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ నీరు, పెన్షన్ వంటి సామాజిక భద్రత పథకాల అమలులోనూ వేగం పుంజుకున్నదని కొనియాడారు. అలాగే 'ఒకే ర్యాంకు–ఒకే పెన్షన్ పథకంతో హిమాచల్‌లోని అనేక కుటుంబాలు ఎంతో ప్రయోజనం పొందాయని గుర్తుచేశారు. ఇక కరోనా టీకాల కార్యక్రమాన్ని వంద శాతం పూర్తిచేసిన తొలి రాష్ట్రంగా హిమాచల్ ఘనత సాధించిందని ఆయన ప్రశంసించారు.

"హిమాచల్ ప్రదేశ్ అపార అవకాశాల గడ్డ" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఈ రాష్ట్రం విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నదని, సారవంతమైన భూమి ఈ రాష్ట్రం సొంతమని, అలాగే పర్యాటక ప్రాధాన్యం ఉన్నందున అపార అవకాశాలు అందివస్తాయని ఆయన వివరించారు. అయితే, మెరుగైన అనుసంధానం లేకపోవడమే ఈ అవకాశాలకు అతిపెద్ద అవరోధంగా ఉన్నదని గుర్తుచేశారు. "హిమాచల్ ప్రదేశ్‌లో గ్రామం నుంచి గ్రామానికి అత్యుత్తమ మౌలిక సౌకర్యాల కల్పనకు 2014 నుంచి కృషి సాగుతోంది" అని ఆయన తెలిపారు. హిమాచల్‌లో అన్నివైపులా రోడ్ల విస్తరణ పనులు కూడా కొనసాగుతున్నాయని ప్రధాని సూచించారు. ''ప్రస్తుతం హిమాచల్‌లో అనుసంధానం దిశగా దాదాపు రూ.50 వేల కోట్లతో పనులు చేస్తున్నారు" అని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా "పింజోర్ నుంచి నాలాగఢ్ హైవే దాకా నాలుగు వరుసల విస్తరణ పూర్తయితే పారిశ్రామిక ప్రాంతాలైన నాలాగఢ్, బద్దీ మాత్రమే ప్రయోజనం పరిమిత కాదు. చండీగఢ్, అంబాలా నుంచి బిలాస్‌పూర్, మండీ, మనాలివైపు వెళ్లే ప్రయాణికులకూ ప్రయోజనం ఉంటుంది'' అన్నారు. అంతేకాదు "వంకరటింకర రోడ్ల బాధనుంచి హిమాచల్ ప్రజలకు విముక్తి దిశగా సొరంగాల నెట్‌వర్క్ కూడా వేయబడుతోంది" అని ప్రధాని తెలిపారు.

డిజిటల్ భారతంలో తాజా పరిణామాలను కూడా ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. డిజిటల్ అనుసంధానానికి సంబంధించి హిమాచల్‌లో కూడా అద్భుత కృషి జరిగిందని అన్నారు. ''గత 8 సంవత్సరాలలో మేడ్ ఇన్ ఇండియా మొబైల్ ఫోన్లు కూడా చౌకగా లభిస్తున్నాయి... అలాగే గ్రామాలకు నెట్‌వర్కును కూడా తీసుకొచ్చాయి" అని ఆయన గుర్తుచేశారు. మెరుగైన 4జి సంధానం వల్ల హిమాచల్ ప్రదేశ్ కూడా డిజిటల్ లావాదేవీలలో చాలా వేగంగా ముందంజ వేస్తోందన్నారు. "డిజిటల్ భారతం నుంచి అధిక ప్రయోజనం పొందుతున్న వారు ఎవరైనా ఉన్నారంటే– అది హిమాచల్ ప్రజలైన మీరే" అని ఆయన అన్నారు. ఈ డిజిటల్ సంధానంతో బిల్లులు చెల్లింపు, బ్యాంకు పనులు, ప్రవేశాలు–దరఖాస్తులు తదితరాలు అతి తక్కువ సమయంలో పూర్తవుతున్నాయని ప్రధాని తెలిపారు.

దేశంలో 5జి పరిణామాలను వివరిస్తూ– "ఇప్పుడు దేశంలోనే తొలిసారి 'మేడ్ ఇన్ ఇండియా' 5జి సేవలు మొదలయ్యాయి. దీని ప్రయోజనాలు అతి త్వరలోనే హిమాచల్‌కూ అందుబాటులోకి వస్తాయి'' అని ప్రధానమంత్రి వెల్లడించారు. భారతదేశంలో డ్రోన్ నిబంధనలను మార్చిన తర్వాత వస్తు రవాణాలో వాటి వినియోగం పెరగనున్నదని చెప్పారు. అలాగే విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, పర్యాటక రంగాలు కూడా దీనిద్వారా ఎనలేని ప్రయోజనాలు పొందగలవని ఆయన తెలిపారు. డ్రోన్ విధానం ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్ కావడంపై ఆయన ప్రశంసించారు. "ప్రతి పౌరుడికీ సౌకర్యం పెంచగల అభివృద్ధి కోసం మేం కృషి చేస్తున్నాం. ఆ మేరకు ప్రతి పౌరుడూ శ్రేయస్సుతో అనుసంధానమవుతాడు. అభివృద్ధి చెందిన భారతదేశం, హిమాచల్ ప్రదేశ్ల సంకల్పానికి ఇదే నిదర్శనంగా నిలుస్తుంది'' అని ప్రధానమంత్రి ముగించారు.

హిమాచల్ ప్రదేశ్ గవర్నర్, శ్రీ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, ముఖ్యమంత్రి శ్రీ జై రామ్ ఠాకూర్, కేంద్ర మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్, పార్లమెంటు సభ్యుడు–బీజేపీ అధ్యక్షుడు శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా, పార్లమెంటు సభ్యుడు–బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు సురేష్ కుమార్ కశ్యప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేపథ్యం – హిమాచల్ ప్రదేశ్‌లో బహుళ ప్రాజెక్టులు

జాతీయ రహదారి నం.105లో పింజోర్ నుంచి నాలాగఢ్ మధ్య 31 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రోడ్డు విస్తరణ ప్రాజెక్టుకు ఇవాళ శంకుస్థాపన చేయబడింది. దీని విలువ రూ.1,690 కోట్లు... ఇది అంబాలా, చండీగఢ్, పంచకుల, సోలన్/సిమ్లా నుంచి బిలాస్‌పూర్, మండీ, మనాలి వైపు వెళ్లే వాహనాలకు ప్రధాన అనుసంధాన మార్గం. ఈ నాలుగు వరుసల జాతీయ రహదారిలో దాదాపు 18 కిలోమీటర్ల మేర హిమాచల్ ప్రదేశ్ పరిధిలోనిది కాగా, మిగిలిన భాగం హర్యానాలో ఉంటుంది. ఈ రహదారి హిమాచల్ ప్రదేశ్ పారిశ్రామిక కేంద్రమైన నలగఢ్–బద్దీలో మెరుగైన రవాణా సౌకర్యాలకు భరోసా ఇస్తుంది. దీంతో ఈ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి మరింతగా దోహదం చేస్తుంది. అలాగే రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధినీ ప్రోత్సహిస్తుంది.

'ఎయిమ్స్' – బిలాస్‌పూర్

బిలాస్‌పూర్‌లో 'ఎయిమ్స్'ను ప్రధానమంత్రి జాతికి అంకితం చేసిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవల బలోపేతంపై ఆయన దూరదృష్టి, అంకితభావం ప్రస్ఫుటం అవుతున్నాయి. ఈ ఆస్పత్రికి 2017 అక్టోబరులో ప్రధానమంత్రి స్వయంగా శంకుస్థాపన చేశారు. కాగా, దీన్ని కేంద్ర పథకం ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్ష యోజన కింద నిర్మించారు. బిలాస్‌పూర్‌లో రూ.1,470 కోట్లతో అత్యాధునిక సదుపాయాలతో 'ఎయిమ్స్' నిర్మాణం పూర్తయింది. ఇక్కడ 18 ప్రత్యేక, 17 అత్యాధునిక వైద్య విభాగాలతోపాటు 750 పడకలు, 64 ఐసీయూ పడకలు, 18 మాడ్యులర్ శస్త్రచికిత్స గదులున్నాయి. మొత్తం 247 ఎకరాల్లో నిర్మితమైన ఈ ఆస్పత్రిలో అత్యవసర చికిత్స, డయాలసిస్ సదుపాయాలు 24 గంటలూ అందుబాటులో ఉంటాయి. ఇక్కడ అల్ట్రాసోనోగ్రఫీ, సీటీ స్కాన్, ఎంఆర్ఐ వగైరా అత్యాధునిక రోగనిర్ధారణ యంత్రపరికరాలున్నాయి. అలాగే అమృత్ ఫార్మసీ, జనౌషధి కేంద్రం, 30 పడకల ఆయుష్ వైద్యవిధాన భవనం కూడా ఉన్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని గిరిజన ప్రాంతాలకు, మారుమూల గిరిజన పల్లెలకు ఆరోగ్య సేవల లభ్యత దిశగా ఈ హాస్పిటల్లో డిజిటల్ ఆరోగ్య కేంద్రం కూడా ఏర్పాటైంది. అలాగే, కాజా, సలూని, కీలాంగ్ వంటి దుర్గమ గిరిజన, ఎత్తయిన హిమాలయ ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలతో ఈ ఆస్పత్రి ద్వారా ప్రత్యేక ఆరోగ్య సేవలు అందించబడతాయి. ఏటా ఇక్కడ 100 మంది విద్యార్థులు ఎంబీబీఎస్, 60 మంది విద్యార్థులను నర్సింగ్ కోర్సులు అభ్యసిస్తారు.

### ప్రభుత్వ హైడ్రో ఇంజనీరింగ్ కళాశాల, బాండ్లా

ప్రధానమంత్రి బాండ్లాలో రూ.140 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ హైడ్రో ఇంజనీరింగ్ కళాశాలను ప్రారంభించారు. జలవిద్యుత్ ఉత్పాదనలో అగ్రస్థానంలోగల రాష్ట్రాల్లో ఒకటైన హిమాచల్ ప్రదేశ్‌లో జలవిద్యుత్ ప్రాజెక్టులకు అవసరమైన మానవశక్తికి ఈ కళాశాల శిక్షణ ఇస్తుంది. ఇప్పటికే ఈ రంగంలో ఉన్నవారికి పునశ్చరణ శిక్షణ కూడా ఇవ్వడం ద్వారా జల విద్యుదుత్పాదన రంగంలో మరిన్ని ఉద్యోగావకాశాలను సృష్టిస్తుంది.

### వైద్య పరికరాల పార్కు, నలగఢ్

నలగఢ్‌లో దాదాపు రూ.350 కోట్లతో నిర్మించే వైద్య పరికరాల పార్కుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పార్కులో రూ.800 కోట్లతో పరిశ్రమల ఏర్పాటు కోసం ఇప్పటికే అవగాహన ఒప్పందాలు కూడా పూర్తయ్యాయి. దీనిద్వారా ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి.

# కేసీఆర్ సారధ్యంలో బిఆర్ఎస్ జాతీయ పార్టీగా విజయఢంకా మోగించటం ఖాయం : మంత్రి పువ్వాడ అజయ్

ఖమ్మం, అక్టోబర్ 6: (నేటినిజం ప్రతినిధి): దేశానికి కావాల్సింది దేశాన్ని అమ్మే ప్రధాని కాదని, దేశ ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. కేసీఆర్ సంకల్పంతో యావత్ దేశ నలుమూలల దేశ ప్రజలకు కోతలు లేని కరెంట్ ఖచ్చితంగా అందితీరుతుందన్నారు. కేసీఆర్ వెంట నడిస్తే యావద్దేశాన్ని అన్నపూర్ణ దేశంగా తీర్చిదిద్దవచ్చన్నారు. రైతు రాజు అయ్యే రోజులు కేసీఆర్ తోనే సాధ్యం అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం మేరకు జాతీయ స్థాయిలో టీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలను అమలు చేయడమే లక్ష్యమన్నారు. దేశంలో బీజేపీ కేంద్ర పాలకుల నిర్ణయాలతో కొనసాగుతున్న నిరంకుశ పాలనను అంతమొందించేందుకు జాతీయ పార్టీగా బీఆర్ ఎస్ ప్రకటించడం పట్ల మంత్రి పువ్వాడ హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ నాయకులు దేశ ప్రజలను తమ డొల్ల మాటలతో గుజరాత్ ను రోల్



మోడల్ గా చిత్రీకరిస్తూ బోగస్ ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు యావత్ దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచాయని, రానున్న రోజుల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు కావాలని యావత్ దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

# రాహుల్‌తో కలిసి భారత్ జోడో యాత్రలో పాల్గొన్న సోనియా గాంధీ



న్యూఢిల్లీ, అక్టోబర్ 6: ప్రస్తుతం కర్నాటకలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇవాళ రాహుల్‌తో కలిసి సోనియా గాంధీ (రానీనితిజీ ఉజీనిటప్రతి)కూడా యాత్రలో నడిచారు. మాండ్య జిల్లాలో జరిగిన యాత్రలో ఆమె కొద్దిసేపు యాత్రలో పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు కూడా సోనియాతో కలిసి ఉత్సాహంగా నడిచారు. యాత్రలో భాగంగా వాకింగ్ చేస్తున్న సమయంలో రాహుల్ తన తల్లి సోనియా షూకు లేస్ కట్టారు.

కర్నాటకలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇవాళ బళ్లారీలో జరిగే బహిరంగసభలో సోనియా మాట్లాడనున్నారు. బుధవారం రోజున ఆమె బేగుర్ గ్రామంలో ఆలయాన్ని విజిట్ చేసి అక్కడ పూజలు నిర్వహించారు. సెప్టెంబర్ ఏడో తేదీన తమిళనాడులోని కన్యాకుమారి నుంచి రాహుల్ భారత్ జోడో యాత్రను ప్రారంభించిన విషయం తెలిసిందే.

సోమవారం ఉదయమే సోనియా గాంధీ మైసూరు చేరుకున్నారు. ఆయుధ పూజ, విజయదశమి నేపథ్యంలో రెండు రోజుల పాటు యాత్రకు బ్రేక్ ఇచ్చారు. సోనియా గాంధీ యాత్రలో పాల్గొనడం గర్వంగా ఉందని కర్నాటక కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్ తెలిపారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన వైరా ఆత్మ కమిటీ ఛైర్మన్



ఖమ్మం, అక్టోబర్ 6: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండమాల ఆశీర్వాదం బావ తిరుగుమల్ల నాగయ్య (పుష్పరాజు) ఇటీవలే గుండెపోటుతో మృతి చెందారు. గురువారం ఆయన పెద్దకర్మ కార్యక్రమం బొట్లకుంట గ్రామంలో జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ ఛైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు గోపవరం సర్పంచ్ అద్దంకి చిరంజీవి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రాయల పుల్లయ్య, దొండపునేని రామారావు, ఏలూరి శ్రీను, మండల నాయకులు జొన్నలగడ్డ నరసింహరావు, కొనకంచి మోషే, లకవత్ దేవేందర్, కాటుకూరి నరసింహారావు, వెంకటేశ్వరరావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షం..





మహబూబ్‌నగర్, అక్టోబర్ 6: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను భారీ వర్షం ముంచెత్తింది. దీంతో జిల్లా వ్యాప్తంగా వాగులు, వంకలు పొంగిపొర్లుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఎడతెరపిలేకుండా వాన కురుస్తున్నది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పట్టణంలోని రామయ్య బౌలి, బీకే రెడ్డి కాలనీ, శెట్టి కాలనీ, వల్లభ్‌నగర్, గణేష్ నగర్ తదితర ప్రాంతాల్లో ఇండ్లు నీటమునిగాయి. పాలమూరు ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున వరద నీరు పారుతున్నది. వరద ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ వెంకట్రావు మున్సిపల్ అధికారులతో కలిసి పరిస్థితి సమీక్షించారు. ఇండ్లలోకి నీళ్లు చేరకుండా మున్సిపల్ సిబ్బంది చర్యలు చేపట్టారు.

మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం పడుతున్నది. దీంతో వాగులు, ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. అనేక చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం నుంచి కురుస్తున్న వానలతో చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు (సంఘం బండ) భారీగా వరద వస్తున్నది. దీంతో అధికారులు మూడు గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల చేశారు.

కోల్‌సాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద పోటెత్తింది. దీంతో అధికారులు ఐదు గేట్లు ఎత్తి 3500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టులోకి 3600 క్యూసెక్కుల నీరు వస్తున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ 2.270 టీఎంసీలు, ప్రస్తుతం 2.200 టీఎంసీలు ఉన్నాయి.

వనపర్తి జిల్లాలోలో భారీ వర్షం కురిసింది. దీంతో ఊకచెట్టు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. కొత్తకోట–ఆత్మకూరు ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువన సరళసాగర్ సైఫన్లు తెరచుకోవడంతో కాజ్‌వేపై నుంచి వరద ప్రవహిస్తున్నది. పెద్దమందలి మండలం దొడగుంటపల్లి వద్ద చెరువు తెగిపోయింది. దీంతో పంటపొలాలు నీటమునిగాయి. నారాయణపేట జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తున్నది. ధన్వాడ మండలంలోని వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వాగుల ఉధృతికి రాకపోకలు నిలిచిపోయాయి.

# కొల్హాపూర్-ముంబై మధ్య ప్రత్యక్ష విమాన సర్వీసులను ప్రారంభించిన పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సింధియా



న్యూఢిల్లీ, అక్టోబర్ 6: కొల్హాపూర్ నుండి ముంబైకి నేరుగా ప్రయాణం చేసే విమానాన్ని పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సింధియా, సహాయ మంత్రి జనరల్ (రిటైర్డ్) విజయ్ కుమార్ సింగ్ తో కలిసి ఈరోజు ప్రారంభించారు.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ప్రతిష్ఠాత్మక ఆర్సిఎస్ ఉడాన్ పథకం కింద ఈ విమానాన్ని టైర్-2, టైర్ -3 నగరాలకు విమాన కనెక్టివిటీని అందించడానికి, అందరికీ సరసమైన విమాన ప్రయాణాన్ని అందించడానికి ప్రారంభమైంది. .

కొల్హాపూర్-ముంబై మధ్య వారానికి మూడు సార్లు మంగళవారం, గురువారం, శనివారంలో

ఉడాన్ పథకం దేశంలోని సామాన్య పౌరులకు విమాన ప్రయాణాన్ని సరసమైనదిగా చేయాలనే ప్రధానమంత్రి దార్శనికతను సాకారం చేస్తోందని శ్రీ జ్యోతిరాదిత్య సింధియా తన ప్రారంభోపన్యాసంలో అన్నారు. ఇప్పటివరకు 433 కొత్త రూట్లు ప్రారంభం అయ్యాయని, ఈ పథకం కింద కోటి మందికి పైగా ప్రయాణికులు ప్రయోజనం పొందారని తెలిపారు. కొల్హాపూర్ విమానాశ్రయం ఆప్రాన్ విస్తరణ నవంబర్‌లో ప్రారంభం అవుతుందని, దేశీయ టెర్మినల్ భవనాన్ని 2023 మార్చిలో ప్రారంభిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

కేంద్ర సహాయ మంత్రి జనరల్ విజయ్ కుమార్ సింగ్ కొల్హాపూర్, ముంబై ప్రజలను అభినందించారు. ఈ విమానం ప్రయాణ సౌలభ్యాన్ని సృష్టించడమే కాకుండా ప్రాంతాలలో వాణిజ్య కార్యకలాపాలను గణనీయంగా పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రారంభోత్సవంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ సంజయ్ మాండ్లిక్, శ్రీ ధైర్యశీల్ మానే, శ్రీ ధనంజయ్ మహాదిక్,

మహారాష్ట్ర మంత్రి శ్రీ చంద్రకాంత్ పాటిల్ పౌర విమానయాన శాఖ అదనపు కార్యదర్శి శ్రీమతి ఉషాపాధీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# స్వచ్ఛతపై ప్రత్యేక ప్రచారం -2.0 పురోగతిని సమీక్షించిన రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: రక్షణ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న స్వచ్ఛతపై ప్రత్యేక ప్రచారం 2.0 పురోగతిని పర్యవేక్షించే క్రమంలో భాగంగా రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ 4 అక్టోబర్ 2022న న్యూఢిల్లీలోని సౌత్ బ్లాక్ భవన ప్రాంగణాన్ని పరిశీలించారు. రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన పలువురు అధికారులు మరియు పారిశుధ్య సిబ్బందితో ఆయన స్వచ్ఛత విషయంపై ప్రమాణం చేయించారు. ప్రాంగణాన్ని ఎంతో శుభ్రంగా మరియు చక్కగా ఉంచడంలో అధికారుల తీరును ప్రశంసించారు. ఇందుకు గాను కృషి చేస్తున్న స్వచ్ఛత వీరులను సత్కరించారు. మహాత్మాగాంధీ ప్రారంభించిన పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని ప్రతి మూలకు తీసుకెళ్లి దానిని దేశ వ్యాప్త ఉద్యమంగా మార్చారని రక్షణ మంత్రి తెలిపారు. గతంతో పోలిస్తే, ప్రజలలో అవగాహనను పెంపొందించే స్వచ్ఛతా ఉద్యమం ప్రారంభించిన తర్వాత దేశంలోని నగరాలు మరియు గ్రామాలు నేడు మరింత పరిశుభ్రంగా ఉంటున్నాయని మంత్రి అన్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ యొక్క ప్రత్యేక ప్రచారం 2.0 ఇటీవల 2 అక్టోబర్ 2022 నుండి 31 అక్టోబర్ 2022 వరకు మంత్రిత్వ శాఖ పరిధిలోని ఫీల్డ్/అవుట్‌స్టేషన్ కార్యాలయాలకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించబడుతోంది. స్పేస్ మేనేజ్‌మెంట్ మరియు పని ప్రదేశ అనుభవాన్ని పెంపొందించడంపై ఇది ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. పబ్లిక్ ఇంటర్‌ఫేస్ మరియు సర్వీస్ డెలివరీకి బాధ్యత వహించే కార్యాలయాలకు ఇందులో ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

రికార్డు స్థాయిలో 44276 ఫైళ్లు సమీక్ష..

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతపై ప్రత్యేక ప్రచార కార్యక్రమం-1.0 సందర్భంగా రక్షణ మంత్రిత్వ శాఖలోని రికార్డు స్థాయిలో 44276 ఫైళ్లు సమీక్షించబడ్డాయి. 16696 ఫైళ్లు తొలగించబడ్డాయి. 833 బహిరంగ పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి, 187790 చదరపు అడుగుల స్థలం ఖాళీ చేయబడింది మరియు ప్రచార సమయంలో కార్యాలయ స్క్రాప్ అమ్మకం ద్వారా 2.09 కోట్ల ఆదాయం లభించింది.

# ఎఫ్.ఎమ్ రేడియో ఫేజ్-3 పాలసీ మార్గదర్శకాల్లో సవరణలకు ప్రభుత్వం ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: ప్రైవేట్ ఎఫ్.ఎమ్ ఫేజ్-3 పాలసీ గైడ్ లైన్స్ అని పిలువబడే ప్రైవేట్ ఏజెన్సీలు (ఫేజ్- ఎఎఎ) ఎఫ్.ఎమ్ రేడియో ప్రసార సేవలను పొడిగించడంపై పాలసీ మార్గదర్శకాల్లో ఉన్న కొన్ని నిబంధనల సవరణలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన గత కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఈ దిశలో ,15 సంవత్సరాల లైసెన్స్ వ్యవధిలో అదే నిర్వహణ సమూహంలో ఎఫ్.ఎమ్ రేడియో లైసెన్సల ను పునర్నిర్మించడానికి 3 సంవత్సరాల విండో వ్యవధిని తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఛానల్ హోల్డింగ్స్‌పై 15% జాతీయ పరిమితిని తొలగించాలనే రేడియో పరిశ్రమ యొక్క దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్‌ను కూడా ప్రభుత్వం ఆమోదించింది . ఎఫ్.ఎమ్ రేడియో పాలసీలో ఆర్థిక అర్హత నిబంధనలను సరళీకృతం చేయడంతో, దరఖాస్తుదారు కంపెనీలు ఇప్పుడు 'అ' మరియు 'ఆ' కేటగిరీ నగరాల కోసం వేలంపాటలో పాల్గొనవచ్చు, దీని నికర విలువ ఇంతకు ముందున్న రూ. 1.5 కోట్లు కాకుండా కేవలం రూ. 1 కోటిగా నిర్ణయించబడింది.

ఈ మూడు సవరణలు కలిసి ప్రైవేట్ ఎఫ్ఎమ్ రేడియో పరిశ్రమ ఆర్థిక వ్యవస్థలను పూర్తిగా ప్రభావితం చేయడంలో సహాయపడతాయి. దేశంలోని టైర్-ఎఎఎ నగరాలకు ఎఫ్ఎమ్ రేడియోను, వినోదాన్ని మరింత విస్తరించడానికి మార్గం సుగమం చేస్తాయి. ఇది కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఎఫ్.టి.ఏ (ఫ్రీ టు ఎయిర్) రేడియో మాధ్యమం ద్వారా సంగీతం, వినోదం దేశంలోని మారుమూల ప్రాంతాల్లోని సామాన్యులకు అందుబాటులో ఉండేలా చూస్తుంది.

దేశంలో వ్యాపారం చేయడంలో సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి, పాలనను మరింత సమర్థవంతంగా మరియు ప్రభావవంతంగా ఉండేలా చేయడానికి, దాని ప్రయోజనాలు సామాన్యులకు చేరేలా చేయడానికి ఇప్పటికే ఉన్న నిబంధనలను సరళీకరించడంతో పాటు హేతుబద్ధీకరించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

# అంతర్జాతీయ మిల్లెట్స్ ఇయర్ (ఐవైఓఎం)-2023 నేపథ్యంలో వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మరియు ఎన్ఏఎఫ్ఈడి మధ్య అవగాహన ఒప్పందం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: అంతర్జాతీయ మిల్లెట్స్ ఇయర్ 2023ను పురస్కరించుకుని మినుముల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దృష్టి సారించిన చొరవను ప్రోత్సహించేందుకు వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మరియు నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మధ్య న్యూఢిల్లీలో నిన్న ఒక అవగాహన ఒప్పందం కుదిరింది.

భారత ప్రభుత్వం ఐక్యరాజ్యసమితికి ప్రతిపాదించిన 'ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్ (ఐవైఓఎం)-2023' చొరవను దృష్టిలో ఉంచుకుని ప్రపంచవ్యాప్తంగా మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల ప్రచారం మరియు మార్కెటింగ్ కోసం రెండు సంస్థలు కలిసి పనిచేస్తాయి. ప్రపంచ పటంలో మిల్లెట్‌ను తిరిగి తీసుకురావడానికి భారతదేశం సిద్ధమవుతున్నందున దేశవ్యాప్తంగా మిల్లెట్ ఆధారిత వస్తువులను పెంచడానికి మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులకు మద్దతు మరియు ప్రచారం, మార్కెట్‌ను ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పరుస్తారు.

డిఏఎఫ్‌డబ్ల్యూ మరియు నాఫెడ్ విలువ ఆధారిత మిల్లెట్ వస్తువులను అభివృద్ధి చేయడానికి మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల తయారీదారులు/ప్రాసెసర్‌లకు సలహాలు సూచనలను అందించడం వంటి కీలక రంగాలలో సహకరిస్తాయి; ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (ఐఐఎంఆర్)తో ఎంప్యానెల్ చేయబడిన స్టార్టప్‌లతో సహా స్టార్ట్ అప్‌ల ఆన్-బోర్డింగ్; మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల శ్రేణిని అభివృద్ధి చేయడానికి ప్రత్యేకంగా ఎఫ్‌పిఓల ఏర్పాటు; నాఫెడ్ బజార్ స్టోర్‌లు మరియు నాఫెడ్‌తో అనుసంధానించబడిన ఇతర సంస్థల నెట్‌వర్క్ ద్వారా మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించడం మరియు మార్కెట్ చేయడం అలాగే ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లోని వివిధ ప్రదేశాలలో మిల్లెట్ ఆధారిత వెండింగ్ మెషీన్‌ల సంస్థాపన; మరియు మిల్లెట్ ఆధారిత వస్తువులపై దృష్టి పెట్టడంలో సహాయపడే మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులను పంపిణీ చేయడం వంటివి ఇందులో ఉన్నాయి.

# గ్లోబల్ న్యూస్ ఫోరమ్ 2022లో కీలక ప్రసంగం చేసిన కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన గ్లోబల్ న్యూస్ ఫోరమ్ 2022 సమావేశంలో కీలకోపన్యాసం చేశారు. ఆసియా-పసిఫిక్ ప్రాంతానికి చెందిన వివిధ వార్తా సంస్థల ప్రతినిధుల సమావేశాన్ని ఉద్దేశించి డాక్టర్ మురుగన్, నవరాత్రి శుభ సందర్భంగా ఈ సమావేశం జరుగుతోందని పేర్కొన్నారు. సంక్షోభ సమయాల్లో టెలివిజన్ న్యూస్ ఛానెల్స్ విచక్షణతో వ్యవహరించాలని, సత్యం మరియు విశ్వాసం పాటించాల్సిన ధ్యేయంగా మారాలని మంత్రి అన్నారు. గ్లోబల్ న్యూస్ ఫోరమ్ 'సంక్షోభ సమయాల్లో సత్యం మరియు నమ్మకం' అనే అంశం చాలా సముచితమైనదని, కోవిడ్ 19 మహమ్మారి తరువాత దాని ప్రాముఖ్యత అనేక రెట్లు పెరగడంలో చాలా సముచితంగా ఉందని, దీనిని ఇన్ఫోడెమిక్ అని కూడా అంటారని మంత్రి తెలిపారు.

ఆలోచనలు మరియు అనుభవాలను ఇచ్చిపుచ్చుకోవడానికి ఫోరమ్ ఒక అద్భుతమైన వేదిక అని డాక్టర్ మురుగన్ అన్నారు. ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభం ఐన మీడియాకు ప్రధాన ప్రాముఖ్యత ఉందని వివరిస్తూ, మహమ్మారి సమయంలో సమాచార వ్యాప్తిలో ప్రసార భారతి కీలక పాత్ర పోషించిందని డాక్టర్ మురుగన్ తెలిపారు. సంక్షోభ సమయంలో ఒకవైపు ఫేక్ న్యూస్ మరియు తప్పుడు సమాచారం వేగంగా వ్యాప్తి చెందడం మరియు ఈ చెడుకు వ్యతిరేకంగా అవగాహన కల్పించడం మరోవైపు సమానంగా ముఖ్యమైనదని ఆయన గుర్తు చేశారు.

ఆసియా పసిఫిక్ బ్రాడ్‌కాస్టింగ్ యూనియన్ సెక్రటరీ జనరల్ మిస్టర్ జావద్ మొట్టగీ మాట్లాడుతూ, ఏబీయు 70కి పైగా దేశాలలో 250 మంది సభ్యులతో మరియు 3 బిలియన్లకు పైగా ప్రేక్షకులను చేరుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉన్న అతిపెద్ద ప్రసార యూనియన్ అని హైలైట్ చేశారు. ఆసియా-పసిఫిక్ అనేది పెద్ద మరియు చిన్న దేశాలు, విభిన్న సంస్కృతులు, ఆర్థిక వ్యవస్థ మరియు పాలనా వ్యవస్థలు కలిగిన దేశాలతో వైవిధ్యమైన ప్రాంతం అని శ్రీ మోటాగి నొక్కి చెప్పారు. ఏదేమైనా, వైవిధ్యం ఒక ముప్పు కాదు, కానీ ఒక అవకాశం అని ఆయన అన్నారు, యూనియన్ దాని సారూప్యతలపై దృష్టి సారిస్తుందని మరియు వైవిధ్యాన్ని గౌరవిస్తుందని ఆయన అన్నారు.

ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ మయాంక్ అగర్వాల్ మాట్లాడుతూ టెలివిజన్ మరియు రేడియో ప్రసారకుల సమిష్టి ఆసక్తిని ప్రోత్సహించడానికి మరియు ఈ ప్రాంతంలోని ప్రసారకుల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడానికి ఏబీయు ఒక వేదికగా నిర్వహిస్తున్న పాత్రను ప్రసార భారతి అభినందిస్తోందని అన్నారు. టర్కీలోని ఇస్తాంబుల్‌లో 2019లో జరిగిన చివరి సమావేశం తర్వాత 3 సంవత్సరాల తర్వాత భౌతికంగా సమావేశం జరగడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

ప్రసార భారతి ఎల్లప్పుడూ పబ్లిక్ బ్రాడ్‌కాస్టింగ్ ఉన్నత ప్రమాణాలకు అనుగుణంగా జీవించింది మరియు దాని నిష్పాక్షికతకు ప్రజలచే విలువైనదిగా ఉంది. మహమ్మారి సమయంలో చేపట్టిన కార్యక్రమాలపై శ్రీ అగర్వాల్ మాట్లాడుతూ, మహమ్మారి సమయంలో నకిలీ వార్తల ముప్పును చురుగ్గా ఎదుర్కొన్నందుకు దూరదర్శన్ మరియు ఆల్ ఇండియా రేడియోకు ఘనత అందించారు మరియు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో క్రింద ఒక ఫాక్ట్ చెక్ యూనిట్ కూడా స్థాపించబడిందని సభకు తెలియజేశారు. 'డాక్టర్స్ స్పీక్' కార్యక్రమంలో 20 ప్రాంతీయ భాషల్లో ఫోన్‌లో ప్రసారం చేయబడిందని, అక్కడ ప్రేక్షకుల సందేహాలకు వైద్యులు ప్రతిస్పందించారని ఆయన ప్రేక్షకులకు తెలియజేశారు. మహమ్మారిని ఎదుర్కోవడంలో దేశానికి సహాయపడటంలో విస్తృత మీడియా సౌభ్రాతృత్వం కీలకమని ఆయన అన్నారు.

ఆసియా-పసిఫిక్ బ్రాడ్‌కాస్టింగ్ యూనియన్ (ఏబీయు) గురించి

ప్రస్తుతం మలేషియాలోని కౌలాలంపూర్ ప్రధాన కార్యాలయంగా ఉన్న ఈ ప్రాంతంలో ప్రసార సంస్థల అభివృద్ధికి తోడ్పడే ఆదేశంతో లాభాపేక్షలేని, ప్రభుత్వేతర, రాజకీయేతర, వృత్తిపరమైన సంఘంగా 1964లో అబూ స్థాపించబడింది. ఎబియు టెలివిజన్ మరియు రేడియో బ్రాడ్ కాస్టర్ల యొక్క సమిష్టి ఆసక్తులను అలాగే కీలక పరిశ్రమ ఆటగాళ్ళను ప్రోత్సహిస్తుంది మరియు సభ్యులకు ప్రాంతీయ మరియు అంతర్జాతీయ మీడియా సహకారాన్ని కూడా సులభతరం చేస్తుంది. ఇది పసిఫిక్ ప్రాంతం, ఆసియా (ఆగ్నేయ, ఉత్తర, దక్షిణ, మధ్య), మధ్యప్రాచ్యం, ఐరోపా, ఉత్తర ఆఫ్రికా మరియు ఉత్తర అమెరికాలోని 67 కి పైగా దేశాలలో 253 కి పైగా సభ్యులను కలిగి ఉంది, ఇది సుమారు 2 బిలియన్ల మంది ప్రజల సంభావ్య ప్రేక్షకులను చేరుకుంటుంది.

దూరదర్శన్ (ఆఆ) , ఆల్ ఇండియా రేడియో (ఎఖీ) రెండూ ఏబీయులో పూర్తి స్థాయి సభ్యత్వం కలిగిన సంస్థలు. ఆల్ ఇండియా రేడియో 1964లో ఏబీయు వ్యవస్థాపక సభ్య సంస్థ కాగా, దూరదర్శన్ 1976లో ఏబీయులో చేరింది.

గ్లోబల్ న్యూస్ ఫోరమ్ 2022 అనేది ఎబియు యొక్క ఫ్లాగ్‌షిప్ మూడు రోజుల వార్షిక న్యూస్ ఈవెంట్, ఇది వివిధ ప్రసార సంస్థల నుండి మీడియా, జర్నలిజం రంగానికి చెందిన 80 మంది విదేశీ అతిదులకి ఆతిథ్యం ఇస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రబలంగా ఉన్న వివిధ ముఖ్యమైన ప్రసారాలు మరియు జర్నలిజం సంబంధిత సమస్యలపై చర్చలు జరుగుతున్నాయి, ఈ సంవత్సరం కార్యక్రమం "సంక్షోభ సమయాల్లో సత్యం మరియు నమ్మకం" అనే ఇతివృత్తానికి సంబంధించి. గ్లోబల్ న్యూస్ ఫోరమ్ 2022 అక్టోబర్ 3 నుండి 5 వరకు జరుగుతుంది

# ముగిసిన రాష్ట్రాల ఐటి శాఖ మంత్రుల మూడు రోజుల డిజిటల్ ఇండియా కాన్ఫరెన్స్

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: ఢిల్లీలో అక్టోబర్ 1న ప్రారంభమైన మూడు రోజుల రాష్ట్రాల ఐ టి శాఖ మంత్రుల 'డిజిటల్ ఇండియా సమావేశాలు సోమవారం నాడు ముగిసాయి.

తొలి రోజు కమ్యూనికేష న్స్ , ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ అధ్యక్షతన డిజిటల్ ఇండియా కార్యక్రమాలకు సంబంధించిన కీలక ప్రాధాన్య రంగాలపై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల తో సవివరమైన చర్చలు జరిగాయి. దీనికి ఎలక్ట్రానిక్స్ , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ శాఖ సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి శ్రీ దేవ్ సింగ్ చౌహాన్, ఇంకా ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, మధ్యప్రదేశ్, గుజరాత్, గోవా, మణిపూర్, ఉత్తరాఖండ్, తెలంగాణ, మిజోరాం, సిక్కిం , పుదుచ్చేరి మొదలైన12 రాష్ట్రాలు ,కేంద్రపాలిత ప్రాంతాల ఐటి మంత్రులు హాజరయ్యారు.

శ్రీ అశ్విని వైష్ణవ్ తన ముగింపు ప్రసంగంలో, డిజిటల్ ఇండియాకు , దేశంలోని ప్రతి మూలకు దాని విస్తరణ కు ఈ కనెక్టివిటీ చాలా ముఖ్యమని పేర్కొన్నారు. రాబోయే 500 రోజుల్లో కొత్తగా 25,000 టవర్లను ఏర్పాటు చేయడానికి రూ. 26,000 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన ప్రకటించారు. ప్రధాన మంత్రి గతిశక్తి లో త్వరగా ఆన్ బోర్డింగ్ చేసినందుకు అన్ని రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలను ఆయన అభినందించారు. రూ. 2000 కోట్ల విలువైన మూలధన వ్యయానికి సంబంధించి రాష్ట్రాలకు ప్రత్యేక సాయాన్ని అందించామని ఆయన తెలిపారు. రాష్ట్రాలు చురుగ్గా ఉండాలని, తమ రాష్ట్రాల్లోని వ్యాపారాలను ఆకర్షించడానికి వ్యాపార స్నేహపూర్వక విధానాలను రూపొందించాలని ఆయన సూచించారు. సబ్ కా సాథ్ , సబ్ కా వికాస్ నినాదాన్ని నొక్కిచెప్పిన ఆయన, డిజిటల్ ఇండియాను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడం లోను, ఆత్మనిర్భర్ భారత్, ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఎకానమిని సాకారం చేసుకోవడంలోను పెద్ద, చిన్న సహా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల రాష్ట్రాల నుంచి వచ్చిన నిబద్ధత కీలకమని అన్నారు.

రెండో రోజు అంటే 2, అక్టోబర్ 2022న, 'ఐ టి రూల్స్, ఆన్ లైన్ గేమింగ్ , డేటా గవర్నెన్స్, , డిజిటల్ ఇండియా భాషిని, డిజిటల్ పేమెంట్', మై స్కీమ్ , మేరీ పేహ్ చాన్ ,వంటి ముఖ్యమైన అంశాలపై మూడు సెషన్లను

ఎం ఇ ఐ టి వై నిర్వహించింది. మై స్కీమ్ లో అర్హత/ప్రొఫైల్ ఆధారిత సర్వీస్ డిస్కవరీపై డెమో చూపించారు. ఎం ఇ ఐ టి వై కార్యదర్శి శ్రీ అల్కేష్ కుమార్ శర్మ తన ముగింపు ప్రసంగం లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన, రూపొందిస్తున్న విధానాలకు అనుగుణంగా రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలు తమ విధానాలను సమన్వయం చేసుకోవాలని సూచించారు. పౌర కేంద్రిత, వ్యాపార కేంద్రిత సేవలను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన తాజా కార్యక్రమాలను రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు సద్వినియోగం చేసుకోవాలని, ఫలితంగా మరింత జీవన సౌలభ్యం, వ్యాపారాన్ని సులభతరం చేయాలని ఆయన అన్నారు.

మూడో రోజు 'స్టార్టప్ లను టైర్ 2 నగరాలకు ఆకర్షించడం, వాటిని కొనసాగించడం', 'పబ్లిక్ సర్వీసెస్ లో ఎమర్జింగ్ టెక్ ఉపయోగం', 'మేకింగ్ ఇండియా టాలెంట్ నేషన్', 'స్టేట్స్ లో డిజిటల్ గవర్నమెంట్ రియలైజేషన్', 'మేక్ ఇన్ ఇండియా ఫర్ ది గ్లోబ్ – ఇండియా యాజ్ సెమీకండక్టర్ నేషన్' అనే అంశాలపై ఐదు ప్యానెల్ గోష్టులను డిస్కషన్ లను ఎం ఇ ఐ టి వై నిర్వహించింది. మ్యాప్ మై ఇండియా సీఈఓ శ్రీ రోహన్ వర్మ, వాధ్వానీ సీఈఓ శ్రీ ప్రకాశ్ కుమార్, నాస్కామ్ ప్రెసిడెంట్ శ్రీమతి దేబ్జాని ఘోష్, టాటా సన్స్ సీనియర్ గవర్నమెంట్ అఫైర్స్ ఆఫీసర్ శ్రీ తన్మయ్ చక్రవర్తి, టెక్సాస్ ఇన్ స్ట్రుమెంట్స్ ఎండి శ్రీ సంతోష్ కుమార్ తదితరులు ప్రధాన ఉపన్యాసాలు చేశారు. ప్యానెల్ చర్చను ఎం ఇ ఐ టి వై కి చెందిన సీనియర్ అధికారులు మోడరేట్ చేశారు, ప్యానెల్ లో రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సీనియర్ అధికారులు ఉన్నారు.

ఎం ఇ ఐ టి వై కార్యదర్శి శ్రీ అల్కేశ్ కుమార్ శర్మ తన ముగింపు ప్రసంగంలో, అన్ని రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలకు తమ రాష్ట్రాల్లో డిజిటల్ ఇండియా కార్యక్రమాల తాజా పురోగతిని పంచుకున్నందుకు గాను అభినందించారు. పారిశ్రామిక దృక్పథాలు, ప్రపంచ అత్యుత్తమ విధానాలను పంచుకోవడం కోసం పారిశ్రామిక ప్రాతినిధ్య సహకారాన్ని కూడా ఆయన ప్రశంసించారు. టైర్ -1 నగరాలకు మించి టెక్నాలజీ స్టార్ట ప్‌లను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం

కట్టుబడి ఉందని ఆయన అన్నారు. అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి రాష్ట్ర స్థాయిలో సహకారం, స్టార్టప్ స్నేహపూర్వక విధానాలు ప్రోత్సాహకాల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై, ఏ ఐ, బ్లాక్ చైన్, డ్రోన్, ఐ ఒ టి మొదలైన వాటిని ఉపయోగించి డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం , డేటా ప్రాసెస్ ఆధారిత ఆవిష్కరణల ఆవశ్యకత గురించి కూడా ఆయన నొక్కిచెప్పారు. పోటీ ధర కు అధిక నైపుణ్యం కలిగిన వనరును పొందడానికి భారతదేశం మొదటి ఎంపిక గమ్యస్థానం అని ఆయన పేర్కొన్నారు.

టీమ్ ఇండియా – యువత ను , వృత్తి నిపుణులను భవిష్యత్ కుసన్నద్ధం చేయడానికి , టాలెంట్ నేషన్ గా భారతదేశాన్ని మార్చడానికి లోతైన టెక్నాలజీలపై నిరంతరం శిక్షణ/రీట్రైనింగ్ అందించడానికి ప్రభుత్వం, పరిశ్రమలు , విద్యా సంస్థలు కలిసి పనిచేయాలి. డిజిటల్ బై డిఫాల్ట్' అప్రోచ్ , ప్రిన్సిపుల్స్ ఆఫ్ ప్రెజెన్స్ లెస్, కాంటాక్ట్ లెస్, పేపర్ లెస్, ఎనీటైమ్, ఎనీవేర్ , ఇన్విజిబుల్ లెస్ సేవలు వ్యక్తిగత, చురుకైన సేవలను మెరుగుపరచడానికి, అందించడానికి ఎంతో కీలకమైనవని ఆయన పేర్కొన్నారు. దేశంలో సెమీకండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ ను ఏర్పాటు చేయడం, తద్వారా ఉపాధిని సృష్టించడం, డిజిటల్ ఎకానమీకి విలువ జోడింపును వేగవంతం చేయడం పరంగా ఒక పెద్ద అవకాశాన్ని ఉపయోగించుకోవడం అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం

ప్రకటించిన ప్రోత్సాహకాలతో పాటు, రాష్ట్ర స్థాయి స్నేహపూర్వక

# దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ.. బీజేపీ నేతలపై మంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్

నల్లగొండ, అక్టోబర్ 6: దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. విపక్షాల గొంతులు నొక్కేందుకే బీజేపీ ఆధ్వర్యంలోనీ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను వినియోగిస్తుందని ఆయన ఆరోపించారు. గురువారం మధ్యాహ్నం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వామపక్ష పార్టీల సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

సీపీఎంకు చెందిన మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఐకి చెందిన మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, ఉజ్జిని యాదగిరి రావులతో పాటు సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, యాదాద్రి జిల్లా కార్యదర్శి జహంగీర్, సీపీఐ నల్లగొండ, యాదాద్రి జిల్లా కార్యదర్శులు నెల్లికంటి సత్యం, గోదా శ్రీరాములు, టీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మంత్రి జగదీష్ రెడ్డి వామపక్షాలతో కలసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేశ సమగ్రతకు భంగం కలిగే రీతిలో నిర్ణయాలు తీసుకుంటున్న బీజేపీని నిలువరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. శాంతియుత వాతావరణాన్నీ చెడగొడుతూ ప్రజల మధ్య విచ్ఛిన్నానికి బీజేపీ కుట్రలు పన్నుతోందని ఆయన దుయ్యబట్టారు. అంతటితో ఆగని మోదీ సర్కార్ తెలంగాణాతో సహా బీజేపీయేతర రాష్ట్రాలలో అభివృద్ధి, సంక్షేమానికి అడ్డుపడుతుందని ఆయన మండిపడ్డారు. బీజేపీని నిలువరించాల్సిన అవసరం ప్రస్తుతం మునుగోడు ఉప ఎన్నికల రూపంలో వచ్చిందన్నారు. ఆ శక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని



టీఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. అందుకు తోడ్పాటునందించే ప్రగతిశీల శక్తులను కలుపుకొని పోవాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమన్నారు. అందుకు మునుగోడు ఉప ఎన్నికలనే వేదికగా ఎంచుకొని వామపక్షాలతో కలసి బీజేపీపై పోరాటానికి శ్రీకారం చుట్టమన్నారు. దేశంలో కాంగ్రెస్ బలహీన పడిందని బీజేపీని బలంగా వ్యతిరేకించే శక్తులను కలుపుకోవడంలో భాగంగ వామపక్షాలతో కలసి పోరాటం చేయాలని నిర్ణయించామన్నారు. అందుకు అవసరమైన సమన్వయం చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పట్టణాల నుంచి మొదలుకొని మారుమూల కుగ్రామం వరకు ఈ సమన్వయం కొనసాగుతుందని మంత్రి జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు.

# 823 పట్టణాలకు చెందిన 3 కోట్ల కస్టమర్లకు చేరుకున్న పైసాబజార్ యొక్క క్రెడిట్ అవగాహనా చొరవ

## వీరిలో 67 శాతం మంది మెట్రోయేతర వినియోగదారులే

హైదరాబాద్, అక్టోబర్ 6: పైసాబజార్, వినియోగదారు క్రెడిట్‌కు ఇండియాలో అతి పెద్ద డిజిటల్ మార్కెట్‌ప్లేస్ మరియు ఉచిత క్రెడిట్ స్కోర్ ప్లాట్‌ఫామ్, గత 6 సంవత్సరాలకు మించిన కాలంలో తమ ప్లాట్‌ఫామ్‌పై 3 కోట్లకు పైగా వినియోగదారులు తమ క్రెడిట్ స్కోర్‌ను చెక్ చేసుకున్నారని ప్రకటించింది. దేశంలోని అన్ని నాలుగు క్రెడిట్ బ్యూరోలతో భాగస్వామ్యం ద్వారా ఉచితంగా జీవిత కాలం పాటు, వినియోగదారులు తమ క్రెడిట్ స్కోర్ మరియు రిపోర్ట్‌లను ట్రాక్ చేసుకునేందుకు పైసాబజార్ అవకాశం కల్పిస్తుంది.గత 6 సంవత్సరాలుగా కొనసాగుతున్న బ్రాండ్ పెట్టుబడులతో పాటు క్రెడిట్ స్కోర్ పొందడాన్ని యాక్సెస్ చేసే సౌలభ్యం, మరియు పరిశ్రమలో మొదటిసారిగా చేపట్టిన అనేక చర్యల ఫలితంగా, వినియోగదారులు తమ ఉచిత క్రెడిట్ స్కోర్ కోసం పైసాబజార్‌లో వివిధ విభాగాలను సందర్శిస్తున్నారు. నవీన్ కుక్రేజా, సీఈఓ మరియు సహ వ్యవస్థాపకుడు, పైసాబజార్, మాట్లాడుతూ, "ఇండియాలో అధికారిక రుణ వ్యాప్తి తక్కువగా ఉండడానికి ప్రధాన కారణం ఆర్థిక అక్షరాస్యత పేలవంగా ఉండడం, అలాగే దీనిపై క్రెడిట్ అవగాహన లేకపోవడం. మార్కెట్ లీడర్‌గా, వినియోగదారులు తమ రుణ ఆరోగ్యాన్ని ట్రాక్ చేయడానికి, నిర్మించుకోవడానికి మరియు అత్యంత అనుకూలమైన ఆఫర్‌లకు యాక్సెస్‌ను అందించడం ద్వారా క్రెడిట్ అవగాహనను మరింతగా పెంచేందుకు మేము నిరంతర ప్రయత్నం చేస్తున్నాము," అన్నారు. నేటి వరకు, పైసాబజార్‌లో 823 నగరాలు మరియు పట్టణాల నుంచి వినియోగదారులు తమ ఉచిత క్రెడిట్ స్కోర్‌ను యాక్సెస్ చేశారు. పైసాబజాజర్‌లో వినియోగదారు ట్రెండ్‌ల ప్రకారం గత కొన్నేళ్లుగా, దేశవ్యాప్తంగా వినియోగదారులలో క్రెడిట్ అవగాహన స్పష్టంగా పెరిగింది, ప్రధాన మెట్రోలకు (అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, నేషనల్ క్యాపిటల్ రీజియన్, హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, మరియు పూనే) వెలుపల ఉండే 67 శాతం వినియోగదారులు పైసాబజార్‌లో తమ క్రెడిట్ స్కోర్‌ను తనిఖీ చేసుకోవడమే ఇందుకు నిదర్శనం. 37 శాతం వినియోగదారులు 3వ శ్రేణి నగరాలు మరియు పట్టణాల నుంచి ఉన్నారు. పైసాబజార్ యొక్క ఉచిత క్రెడిట్ స్కోర్ చొరవ ప్రారంభించిన తొలి ఏడాదిలో, కేవలం 34 శాతం మంది వినియోగదారులు మాత్రమే మెట్రోయేతర నగరాల నుంచి ఉన్నారు, ఇవాళ తొలిసారిగా పైసాబజార్‌లో తమ క్రెడిట్ స్కోర్‌ను తనిఖీ చేసుకునేవారిలో 75 శాతం మంది కొత్త వినియోగదారులు, ప్రధాన మెట్రోలకు వెలుపల నుంచే ఉంటున్నారు. ఇండియాలో క్రెడిట్ స్కోర్‌పై అవగాహన పెంచడం కోసం, పైసాబజార్ గత కొన్ని సంవత్సరాలుగా ఇంగ్లీష్, హిందీలలో మాత్రమే కాకుండా మరాఠీ, కన్నడ మరియు తెలుగు వంటి ప్రాంతీయ భాషలలో ఉచిత క్రెడిట్ రిపోర్ట్‌ను అందిస్తోంది. కస్టమర్‌లు ప్రతి నెలా అన్ని భాషల్లో వారి ఉచిత రిపోర్ట్‌ను ఉచితంగా యాక్సెస్ పొందుతారు. రాధికా బినాని, చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్, పైసాబజార్, మాట్లాడుతూ, "మీ క్రెడిట్ స్కోర్‌ను చెక్ చేయడానికి మరియు ట్రాక్ చేయడానికి యాక్సెస్‌ను సులభతరం చేయడం ద్వారా, దేశంలో క్రెడిట్ అవగాహనను పెంపొందించడం కోసం, ము చిన్న పాత్ర పోషించడానికి కృషి చేస్తున్నాము, మేము ఆయా విభాగాలను వర్గీకరణపై కూడా తీవ్రంగా దృష్టి సారించాము, అలాగే సన్నిహితంగా కృషి చేస్తున్నాము. ప్రతి విభాగం యొక్క అవసరం మరియు అర్హత ప్రకారం, మా భాగస్వాములు కస్టమర్లకు అనుకూలమైన తగిన రుణ పరిష్కారాలను అందిస్తున్నారు," అని తెలిపారు. ఒక నెలలో 1,000 నగరాలు, పట్టణాలకు చెందిన వివిధ వినియోగదారుల విభాగాల నుండి రుణ ఉత్పత్తుల కోసం 17 కోట్లకు పైగా ఎంక్వైరీలను పైసాబజార్ అందుకుంటుంది. ఎంపిక ప్రకారం, వారి క్రెడిట్ స్కోర్, ఆదాయం, భౌగోళిక ప్రాంతం మరియు ఇతర కీలక పారామితులను లోతుగా వర్గీకరించడం ద్వారా ఆధారంగా వారికి అనుకూలమైన రుణ పరిష్కారాలను అందించడానికి పైసాబజార్ ప్రయత్నిస్తోంది. సూపర్-ప్రైమ్ మరియు ప్రైమ్ వినియోగదారు విభాగాలలో ఉండేవారు, అనేక బ్యాంకులు మరియు బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు రూపొందించిన ప్రీ-అప్రూవ్డ్ ప్రోగ్రామ్‌ల ద్వారా రుణాలకు, ఇబ్బందులు లేని యాక్సెస్‌ను పొందుతారు, అదే సమయంలో, క్రెడిట్ స్కోర్ పాడయిన వారికి క్రెడిట్ మెరుగుదల సేవలను పైసాబజార్ అందిస్తుంది. రుణాలను కొత్తగా తీసుకునేవారి నుంచి సబ్-ప్రైమ్ విభాగాల కోసం, ప్రత్యేకమైన క్రెడిట్ నిర్మాణ ఉత్పత్తి, స్టెప్ అప్ క్రెడిట్ కార్డ్‌ను కూడా సహ భాగస్వామ్యంతో పైసాబజార్ రూపొందించింది.

# స్వతంత్ర్య టర్మ్ ఇన్సూరెన్స్‌ను గృహిణిలు తప్పనిసరిగా ఎందుకు తీసుకోవాలి

policybazaar.com
HAR FAMILY HOGI INSURED

హైదరాబాద్, అక్టోబర్ 6:జీవితంలో అవకాశాలు అందరికీ ఒకేలా ఉంటాయి. అయినప్పటికీ శతాబ్దాలుగా ఆర్థికంగా సురక్షితమైన భవిష్యత్ దగ్గరకు వచ్చేసరికి సమానావకాశాలు లభించడం దుర్లభమే ! అర్హత కలిగిన గృహిణిలు తప్పనిసరిగా స్వతంత్ర్య టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీని తమ కోసం తీసుకోవడం గురించి ఇక్కడ మాట్లాడుతున్నది. గృహిణిలు ఆర్థికంగా అందించే తోడ్పాటుపట్ల సరైన అభిప్రాయం లేకపోవడం చేత ఇటీవలి కాలం వరకూ ఆమెకు టర్మ్ ఇన్సూరెన్స్ గురించి మాట్లాడేవారు కాదు కానీ ఇప్పుడు దాని ఆవశ్యకతను గుర్తిస్తున్నారు. ఇలాంటి వారికోసం ప్రత్యేకంగా టర్మ్ పాలసీలను పలు సంస్థలు విడుదల చేస్తున్నాయి. భర్త ఆదాయం, టర్మ్ పాలసీతో సంబంధం లేకుండా వీరికి సైతం పాలసీలను అందిస్తున్నాయి. పాలసీబజార్ డాట్ కామ్, టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ బిజినెస్ హెడ్? సజ్జా ప్రవీణ్ చౌదరి మాట్లాడుతూ "ఇటీవలి కాలంలో హోమ్ మేకర్స్ కోసం స్వతంత్ర్య టర్మ్ ప్లాన్స్ విడుదల చేయడంతో చాలా మార్పులు వచ్చాయి. ఇప్పుడు వారు ఈ ప్లాన్‌ను తమ భర్త ఆదాయం లేదా పాలసీతో సంబంధం లేకుండా కొనుగోలు చేయవచ్చు. మ్యాక్స్ లైఫ్, టాటా ఏఐఏ, ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ వంటివి మహిళల కోసం ఆర్థిక భద్రత పరంగా చాలా పథకాలనే తీసుకువచ్చాయి. వీటిద్వారా మహిళల తమ ఆర్థిక భద్రత కోసం భర్త పై ఆధారపడాల్సిన అవసరం లేదు" అని అన్నారు. ఈ ఇండిపెండెంట్ పాలసీలు 18?50 సంవత్సరాల వయసు గృహిణిలకు లభ్యమవుతున్నాయి. ఎక్కువ మంది ఈ పాలసీలను స్వీకరించేందుకు వీలుగా వీటిని తీర్చిదిద్దారు. అయితే పాలసీహోల్డర్లు ప్రధానంగా రెండు నిబంధనలు ?కుటుంబ ఆదాయం తప్పనిసరిగా 5 లక్షల రూపాయలు ఉండటం మరియు గృహిణి తప్పనిసరిగా గ్రాడ్యుయేట్ కావడం. కొన్ని పాలసీలు 10 లేదా 12 వ తరగతి చదివినా సరిపోతాయంటున్నాయి.

# ప్రభుత్వం తరపున సహాయం అందేలా కృషి చేస్తాం



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 6: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి గ్రామంలో బుధవారం రాత్రి కురిసిన ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి,పిడుగుపాటుతో జింక మల్లయ్య ఇంట్లో షార్ట్ సర్క్యూట్ అయింది.ఎమ్మెల్యే రమేష్ బాబు ఆదేశాల మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు మల్లయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి, ప్రభుత్వం తరపున సహాయం అందే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తక్షణ సహాయం కింద స్థానిక సర్పంచ్ జింక సునీతవేణురూ 2000వేలు ,25 కిలోల బియ్యాన్నిఅందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జింక సునీతా వేణు,జడ్పిటిసి మ్యాకల రవి,నాయకులు అందజేశారు బూర బాబు,రుద్రవరం సర్పంచ్ లు కొండపల్లి వెంకటరమణ రావు,ఊరడి రామ్ రెడ్డి, తెరాస నాయకులు పాల్గొన్నారు .

# భాద్యత లేని ఆలయ ఈఓ

## ఉత్సవాల పై చిన్న చూపు

## -ఈఓ తీరుపట్ల వీహెచ్ పీ ఆగ్రహం



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 6: (నేటినిజం ప్రతినిధి): దక్షిణ కాశిగా ప్రసిద్ధిచెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం లో దేవి శరనవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించడం ఆనవాయితి అటువంటి ఉత్సవాల పై ప్రస్తుత ఆలయ కార్యనిర్వహణ అధికారి నిర్లక్ష్యం , అంకిత భావం లేకుండా వ్యవహరించడం పట్ల విశ్వహిందు పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి నాగుల రాములు గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు , ఎంతో వైభవంగా జరిగే ఉత్సవాల పై ఆలయ కార్యనిర్వహణ అధికారి పర్యవేక్షణ లోపం వాళ్ళ , వారానికి ఒక సరి చుట్టపు చూపుగ రావడం పట్ల సర్వత్ర విమర్శలకు దారిస్తుంది , ప్రధాన పర్వదినం అయిన దసరా పండుగ రోజున ఆలయానికి స్థానిక పట్టాన ప్రజలు , చుట్టుపక గ్రామాల ప్రజలు అధికా సంఖ్యలో వస్తారని తెలిసినప్పటికీ ఆలయ అధికారులు ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు చెయ్యకపోవడం , కింది స్థాయి సిబ్బంది ఎవరు లేకపోవడం తో క్యు లైన్ దాదాపు గంటపాటు స్తంభించి, తోపులాట కు దారితీసింది ,పండగ పుట ఇలా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల భక్తులు తీవ్ర నిరాశ చెందారు, కాగా ఆలయ అధికారుల తీరు పై విశ్వహిందు పరిషత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్న ఆలయ కార్యనిర్వహణ అధికారి పై తగు చర్యలు గైకొన గలరని , లేనిచో ప్రజాస్వామ్య పద్దతిలో నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు

# యువత మద్దతు నాకుంది..

# సంతోషం: శశిథరూర్



న్యూఢిల్లీ, అక్టోబర్ 6: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ పార్టీ జాతీయ అధ్యక్ష పదవి కోసం జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వివిధ రాష్ట్రాలకు వెళ్లి పార్టీ నేతల మద్దతు కూడగడుతున్నారు. ఈ క్రమంలో గురువారం ఆయన కేరళలో మీడియాతో మాట్లాడారు. పార్టీలోని యువత మద్దతు చూస్తుంటే తనకు చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు.అయితే, పార్టీలోని యువతగానీ, సీనియర్లుగానీ ఎవరు మద్దతిచ్చినా పోగొట్టుకోనని, అందరి మద్దతు అవసరమని థరూర్ వ్యాఖ్యానించారు. దేశాన్ని ముందుకు నడిపించగల పునరుత్తేజిత కాంగ్రెస్‌ను తయారుచేసే లక్ష్యంతో జరుగుతున్న ఈ సాహసోపేత ప్రయత్నంలో.. ప్రతి ఒక్కరిని కలుపుకపోవడం అవసరమని ఆయన అన్నారు.గాంధీల కుటుంబం పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించేందుకు నిరాకరించడంతో ఇతరులు కాంగ్రెస్ అధ్యక్షులయ్యే అవకాశం లభించింది. దాంతో శశిథరూర్, మల్లిఖార్జున్ ఖర్గే ప్రధాన అభ్యర్థులుగా పోటీలో ఉన్నారు. ఈ నెల 17న కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగనున్నాయి. 19న ఫలితాలను వెల్లడించనున్నారు.

# బీఆర్ఎస్ విజయం తథ్యం..

# బీ(టీ)ఆర్ఎస్ ఎన్ఆర్ఐ కువైట్ శాఖ

హైదరాబాద్, అక్టోబర్ 6:టీఆర్ఎస్ పార్టీ భారత రాష్ట్ర సమితిగా అవతరించడం పట్ల బీ(టీ)ఆర్ఎస్ ఎన్ఆర్ఐ కువైట్ శాఖ హర్షం వ్యక్తం చేసింది. 2001లో టీఆర్ఎస్‌ను స్థాపించిన ఉద్యమనేత కేసీఆర్.. అలుపెరుగని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని టీఆర్ఎస్ కువైట్ శాఖ అధ్యక్షురాలు అభిలాష గొడిశాల అన్నారు. ఎనిమిదేండ్ల టీఆర్ఎస్ పాలనలో తెలంగాణ సాధించిన అభివృద్ధి, పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలతో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిచేలా సీఎం కేసీఆర్ చేశారని వెల్లడించారు.

ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులు దృష్ట్యా పక్కా విజన్, గట్టి పట్టుదల, దృఢ సంకల్పం ఉన్న కేసీఆర్ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి చేసినట్లుగానే భారత్‌ను కూడా ప్రపంచంలోనే తిరుగులేని దేశంగా తీర్చిదిద్దుతారాన్న విశ్వాసం ఉందని ధీమా వ్యక్తంచేశారు. విజయ దశమి రోజున బీఆర్ఎస్‌ను ప్రారంభించారు కాబట్టి విజయం తథ్యమని, టీఆర్ఎస్ ఎన్ఆర్ఐ కువైట్ కమిటీ తరపున తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు.

# స్వచ్ఛతా సారథి సమరోహ్-2022కి హాజరైన దేశవ్యాప్తంగా ఉన్న స్వచ్ఛతా సారథి సభ్యులు



న్యూఢిల్లీ, అక్టోబర్ 6: ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో సెప్టెంబర్ 30 మరియు అక్టోబర్ 1న రెండు రోజుల పాటు 'స్వచ్ఛతా సారథి సమరోహ్' నిర్వహించబడింది. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వానికి ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ (పిఎస్ఏ) కార్యాలయంకు చెందిన వేస్ట్ టు వెల్త్ మిషన్ స్వచ్ఛతా సారథి ఫెలోషిప్ (ఎస్ఎస్ఎఫ్) మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించబడింది.

ఐఐటీ ఢిల్లీలో నిర్వహించిన రెండు రోజుల కార్యక్రమంలో సభ్యులు గత సంవత్సరంలో చేసిన పనిని పోస్టర్లు/ నమూనాలు/ పేపర్లు/ ప్రదర్శనలు/ ఉత్పత్తుల రూపంలో ఈవెంట్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. సైంటిఫిక్ సెక్రటరీ, ఒ/ఒ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ ఎగ్జిబిషన్ బూత్‌లను సందర్శించినప్పుడు సహచరులతో సంభాషించారు.

ఎగ్జిబిషన్ మాత్రమే కాకుండా విద్యార్థుల కోసం వివిధ సెషన్‌లు మరియు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించబడ్డాయి. వీటిలో కేటగిరీ ఏ సభ్యుల కోసం ఫోల్డ్‌స్కోప్ మైక్రోస్కోపీ వర్క్‌షాప్ మరియు కేటగిరీ బి డసి సభ్యులకు కార్బన్ క్రెడిట్ మరియు సస్టైనబుల్ ఫ్యూచర్ అవలోకనంపై సదస్సు ఉన్నాయి.

కార్యక్రమం రెండవ రోజు ఎస్ఎస్ఎఫ్‌లను నెహ్రూ ప్లానిటోరియం మరియు రాష్ట్రపతి భవన్ మ్యూజియంకు విహారయాత్రకు తీసుకువెళ్లారు. సందర్శనల ముగింపు వేడుకల తరువాత ఐ.టి.సి. లిమిటెడ్ వెల్బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ (డబ్ల్యూఓడబ్ల్యూ) ప్రోగ్రామ్ ఆపరేషన్స్ హెడ్ శ్రీ విజయ్ కుమార్ ఒక్కొక్కరికి రూ.5000 ఫెలోషిప్ మొత్తంతో 21 మంది సభ్యులను సత్కరించారు. మరియు వావ్ ప్రోగ్రామ్‌లో చేరడానికి ఒక సహచరుడికి అవకాశాన్ని కూడా అందించారు.

హర్యానాలోని కురుక్షేత్ర యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ భగవాన్ సింగ్ చౌదరి ముగింపు వేడుకకు గౌరవ అతిథిగా విచ్చేశారు. వివిధ వయసుల నుండి భిన్నమైన సహచరులను పొందడం సాధ్యం చేసినందుకు భారత ప్రభుత్వానికి ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ముగింపు వేడుకలో భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయ సలహాదారు/శాస్త్రవేత్త 'జి' డాక్టర్ మోనోరంజన్ మొహంతి, గత సంవత్సరంలో వారు చేసిన అద్భుతమైన పనికి మరియు వ్యర్థాలను తగ్గించడం మరియు రీసైకిల్ చేయడం మరియు దానిని సంపదగా మార్చడం వంటి పునర్వినియోగానికి వివిధ మార్గాలను ప్రదర్శించినందుకు సభ్యులందరినీ అభినందించారు.

ఇన్వెస్ట్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, శ్రీమతి మాల్యాజ్ వర్మని మాట్లాడుతూ "మన సహచరులు వారి కమ్యూనిటీలతో సన్నిహితంగా ఉండాలని మరియు మార్పుకు అంబాసిడర్లుగా ఉండాలని మరియు జీవితాంతం స్వచ్ఛతా సారథిలుగా ఉండాలని మేము ప్రోత్సహిస్తున్నాము మరియు ఆశిస్తున్నాము" అని పేర్కొన్నారు.

# న్యూఢిల్లీ సీపీ అవుట్‌లెట్‌లో అత్యధికంగా ఒకే రోజు రూ. 1.34 కోట్ల అమ్మకాలు జరిపిన కేవీఐసి



న్యూఢిల్లీ, అక్టోబర్ 6: ఈ ఏడాది అక్టోబర్ రెండో తేదీ గాంధీ జయంతి రోజున కేవీఈసి న్యూఢిల్లీ సీపీ అవుట్‌లెట్ ఖాదీ అమ్మకాల్లో సరికొత్త రికార్డు సృష్టించింది. ఒక్క రోజులో న్యూఢిల్లీ సీపీ అవుట్‌లెట్ 1.34 కోట్ల రూపాయల విలువ చేసే ఖాదీ వస్త్రాలు విక్రయించి రికార్డు స్థాయిలో అమ్మకాలు నమోదు చేసింది. గతంలో 2021 అక్టోబర్ 30వ తేదీన జరిగిన 1.29 కోట్ల రూపాయల అమ్మకాలు అత్యధిక రికార్డుగా ఉన్నాయి. 2021 అక్టోబర్ 2వ తేదీన సీపీ అవుట్‌లెట్ లో 1.01 కోట్ల అమ్మకాలు జరిగాయి. ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అనేక సందర్భాల్లో జాతీయ మరియు అంతర్జాతీయ వేదికల నుంచి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల రంగానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని హామీ ఇచ్చారు.

ఈ నేపథ్యంలో 2014 సంవత్సరంలో ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల రంగం వేగంగా అభివృద్ధి చెందడం ప్రారంభించింది. శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఖాదీ వస్త్ర అమ్మకాలు గణనీయంగా పెరుగుతున్నాయి. న్యూఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లోని ఖాదీ ఇండియా కేవీఐసి తన ప్రధాన విక్రయ కేంద్రాన్ని నిర్వహిస్తోంది. అనేక సందర్భాల్లో ఈ కేంద్రంలో ఒక రోజులో కోటి రూపాయలకు మించి అమ్మకాలు నమోదయ్యాయి. ఈ అంశాన్ని రేడియో ద్వారా ప్రధానమంత్రి నిర్వహించిన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో అనేకసార్లు ప్రసవించారు.

ఖాదీ వినియోగం ద్వారా నేత కార్మికులను ప్రోత్సహించి వారి ఆర్థిక పురోభివృద్ధికి సహకరించాలని 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి ఇచ్చిన సందేశం దేశంలోని అన్ని ప్రాంతాలకు చేరింది. దీని ప్రభావంతో 2022 అక్టోబర్ 2న భారీ ఎత్తున ఖాదీ వస్త్రాల అమ్మకం జరిగింది.

న్యూఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లోని ఖాదీ ఇండియా విక్రయ కేంద్రం ఒక్క రోజులో 1.34 కోట్ల రూపాయల విలువ చేసే అమ్మకాలు జరిపింది. 2021 అక్టోబర్ 2 న జరిగిన 1.01 కోట్ల రూపాయల అమ్మకాలు ఇంతవరకు రికార్డుగా ఉన్నాయి. ఒక్కరోజులో గతంలో నమోదు చేసిన రికార్డును కూడా కేంద్రం అధిగమించింది. గతంలో 2021 అక్టోబర్ 30న జరిగిన 1.29 కోట్ల రూపాయల రికార్డును అధిగమించి 2022 అక్టోబర్ 2న 1.34 కోట్ల రూపాయల విలువ చేసే ఖాదీ వస్త్రాలను కేంద్రం విక్రయించింది.

కేవలం రాజకీయ నినాదంతో కాకుండా ఆర్థిక, సామాజిక, సాంఘిక అంశాలను దృష్టిలో ఉంచుకుని మహాత్మా గాంధీ ఖాదీ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల రంగం అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.

ప్రజల్లో ప్రధానమంత్రి పట్ల ఉన్న ఆదరణ, గౌరవం కూడా ఖాదీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నాయి. ఖాదీ వినియోగాన్ని ఎక్కువ చేయాలని ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపుకు స్పందించిన దేశ ప్రజలు ఖాదీని ఎక్కువగా ఉపయోగించడం ప్రారంభించారు. ప్రజల స్పందనతో నేత కార్మికులకు రానున్న దీపావళి నిజమైన కాంతులను ప్రసరిస్తుంది.

2022 సెప్టెంబర్ 25న నిర్వహించిన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేయాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి విజ్ఞప్తికి ప్రజలు స్పందించడంతో ఢిల్లీ కేంద్రంలో రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగాయని కేవీఐసి చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ అన్నారు.

ప్రధానమంత్రి అందిస్తున్న ప్రోత్సాహంతో ఖాదీ వస్త్ర అమ్మకాలు పెరుగుతున్నాయని అన్నారు. ప్రజలు, ముఖ్యంగా యువత ఖాదీ వైపు మొగ్గు చూపిస్తున్నారని శ్రీ మనోజ్ కుమార్ అన్నారు.

# పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి

## - భారత సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శం

## -మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 6: (నేటినిజం ప్రతినిధి): పండుగలు, ఉత్సవాలు ప్రజల మద్య ఐక్యతకు,సోదరబావాన్ని పెంపొందించేందుకు వేదిక కావాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ , టీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డిఅన్నారు.

దసరా పండుగను పురస్కరించుకుని వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లి చెందిన ముస్లింలకు ఏనుగు మనోహర్ రెడ్డి బుధవారం శాత్రాజ్ పల్లి లోని తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు .ముందుగా ముస్లిం సోదరులు మనోహర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ తిరుపతిరెడ్డికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమన్నారు. కులమతాలకతీతంగా అన్ని పండుగలు కలిసి మెలిసి నిర్వహించుకోవడం మన ప్రాంతంలోనే కాకుండా యావత్ భారతదేశంలో జరుపుకోవడం ఐక్యతకు నిదర్శనం అన్నారు .ఈ



కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తాహెర్ పాషా, అబ్దుల్ మన్నాన్, ఎం.ఏ కలీం పాషా , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్, రఫీక్,పట్టణ ముస్లిమ్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్రమ్, కోశాధికారి షేక్ రియాజ్ ,మాజీ పట్టణ అధ్యక్షుడు అంజద్ పాషా,స్థానిక ముస్లిం నాయకులు అహ్మద్, షబ్బీర్, హమీద్,మూస, బర్కత్ , అజీజ్, సలీమ్ ఖాజ, సల్మాన్, దాదాపు 100 మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల కోసం గుజరాత్ విశ్వవిద్యాలయం స్టార్టప్ ప్లాట్ ఫారమ్ 'హెర్ స్టార్ట్'- ను ప్రారంభించిన భారత రాష్ట్రపతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఈ రోజు (అక్టోబర్ 4, 2022) అహ్మదాబాద్ లోని గుజరాత్ విశ్వవిద్యాలయం స్టార్టప్ ప్లాట్ ఫారమ్ అయిన 'హెర్ స్టార్ట్'ను ప్రారంభించారు. విద్య మరియు గిరిజన అభివృద్ధికి సంబంధించి గుజరాత్ ప్రభుత్వ వివిధ ప్రాజెక్టులను ఆమె వర్చువల్ గా గుజరాత్ విశ్వవిద్యాలయం నుండి ప్రారంభోత్సవం/శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మాత్రమే కాకుండా భారతదేశ అంతరిక్ష కార్యక్రమ పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్, ఇస్రో మాజీ చైర్మన్, డాక్టర్. కె. కస్తూరిరంగన్; మరియు కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా ఈ యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు కూడా కావడం గుజరాత్ విశ్వవిద్యాలయానికి గర్వకారణమని అన్నారు.

డాక్టర్ విక్రమ్ సారాభాయ్ వంటి పూర్వ విద్యార్థులున్న సంస్థ శాస్త్ర, పరిశోధన మరియు ఆవిష్కరణ రంగాల్లో అగ్రగామిగా నిలవడం సహజమని రాష్ట్రపతి అన్నారు. గుజరాత్ యూనివర్సిటీ క్యాంపస్ లో 450కి పైగా స్టార్టప్ లు పనిచేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. మరియు 125 కంటే ఎక్కువ మంది మహిళల నేతృత్వంలోని అంకుర సంస్థలు ఈ విశ్వవిద్యాలయం ద్వారా చురుకుగా మద్దతు ఇస్తున్నాయి. అలాగే సుమారు 15,000 మంది మహిళా వ్యవస్థాపకులు ఈ చొరవతో ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ లో అసోసియేట్ అయ్యారు. అటువంటి స్టార్టప్ ఫ్రెండ్లీ యూనివర్సిటీలో ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల కోసం అంకితమైన ఒక స్టార్టప్ ఫ్లాట్ ఫారాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఈ వేదిక ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల ఆవిష్కరణను, ప్రారంభ ప్రయత్నాలను పెంపొందించడమే కాకుండా ఔత్సాహిక మహిళాపారిశ్రామిక వేత్తలను వివిధ ప్రభుత్వ , ప్రైవేటు సంస్థలతో అనుసంధానం చేయడంలో ఒక సమర్థవంతమైన వేదికగా నిలుస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

గుజరాత్ లో విద్యకు సంబంధించిన సైనిక్ స్కూల్, గర్ల్స్ లిటరసీ రెసిడెన్షియల్ స్కూల్, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ వంటి ప్రాజెక్టులను ప్రారంభించడం సంతోషంగా ఉందని రాష్ట్రపతి తెలిపారు. ఎందుకంటే శాస్త్ర, పరిశోధన మరియు ఆవిష్కరణలలో భారతదేశం యొక్క స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి పాఠశాల విద్య ద్వారా పునాది రాయి నిర్మించబడుతుంది.

ఇతర రంగాలతో పాటు విద్యారంగంలో గుజరాత్ గణనీయమైన పురోగతిని సాధించిందని రాష్ట్రపతి అన్నారు. గత రెండు దశాబ్దాల్లో రాష్ట్రంలో బడి మానేసే రేటు 22 శాతం నుంచి 1.37 శాతానికి తగ్గింది. ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి కూడా 40 నుండి 26 కు మెరుగుపడింది. నేడు, 'విద్యా సమీక్ష కేంద్రం' ద్వారా దాదాపు 55,000 పాఠశాలల్లో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులపై నిజ-సమయ పర్యవేక్షణ జరుగుతోంది, ఫలితంగా విద్యార్థుల అభ్యాస ఫలితాలు మెరుగుపడతాయి. 'మిషన్ స్కూల్స్ ఆఫ్ ఎక్సలెన్స్' కింద వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలోని దాదాపు 20,000 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

ఉన్నత విద్యారంగంలోనూ గుజరాత్ గణనీయమైన ప్రగతిని సాధించిందని రాష్ట్రపతి పేర్కొన్నారు. 2001-02లో రాష్ట్రంలో కళాశాలల సంఖ్య 775 ఉండగా, 2020-21 నాటికి ఈ సంఖ్య 3,100కు పైగా పెరిగింది. ఉన్నత విద్య మూల్యాంకనం కోసం ఈ రాష్ట్రంలో భారతదేశపు మొట్టమొదటి విద్య నాణ్యత మరియు పర్యవేక్షణ సెల్, 'గరిమా సెల్' స్థాపించబడింది. 'వన్ బంధు-కల్యాణ్ యోజన'ని సమర్థవంతంగా అమలు చేయడంతో గిరిజన సమాజంలో అక్షరాస్యత శాతం గణనీయంగా పెరిగిందని ఆమె అన్నారు. ఈ పథకం గిరిజన విద్యార్థులలో పాఠశాల డ్రాపౌట్ రేటును మెరుగుపరిచింది.

గత రెండు దశాబ్దాలుగా గుజరాత్ అనేక అభివృద్ధి పారామితులలో అగ్రగామిగా ఉందని రాష్ట్రపతి అన్నారు. ఇది పరిశ్రమ, ఆవిష్కరణ మరియు మౌలిక సదుపాయాల సమ్మిళిత అభివృద్ధిలో అనేక బెంచ్‌మార్క్‌లను అందించింది.

ప్రతి రాష్ట్రానికి దాని స్వంత అభివృద్ధి నమూనా ఉందని, ఇది రాష్ట్ర వనరులు మరియు అవసరాలను బట్టి నిర్ణయించబడుతుందని రాష్ట్రపతి అన్నారు. కానీ గుజరాత్ సర్వతోముఖాభివృద్ధి సాధించిన తీరు ఇతర రాష్ట్రాలకు సమ్మిళిత అభివృద్ధి మార్గాన్ని చూపింది. అన్ని రాష్ట్రాలు ఒకదాని నుంచి మరొకటి నేర్చుకుని, తమ విజయవంతమైన నమూనాలను అవలంబించడం ద్వారా ముందుకు సాగితే, అమృత్-కాల్ సమయంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

# జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖ అధికారి జన్మదిన వేడుకలు




రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 6: (నేటినిజం ప్రతినిధి): జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్లు సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో ఉండి జిల్లాలో వైద్య ,ఆరోగ్యశాఖకు ఎన్నో సేవలు అందిస్తున్నారు. రాబోయే రోజులు మరెన్నో కొనసాగాలని రానున్న రోజుల్లో జిల్లాలోని ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ఆ స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీరాములు , మహేష్ , రాజశేఖర్ , శ్రీ కర్ మోహన్ కృష్ణ ,ధర్మా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# ఎఫ్.ఎమ్ రేడియో ఫేజ్-3 పాలసీ మార్గదర్శకాల్లో సవరణలకు ప్రభుత్వం ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: ప్రైవేట్ ఎఫ్.ఎమ్ ఫేజ్-3 పాలసీ గైడ్ లైన్స్ అని పిలువబడే ప్రైవేట్ ఏజెన్సీలు (ఫేజ్- ఎఎఎ) ఎఫ్.ఎమ్ రేడియో ప్రసార సేవలను పొడిగించడంపై పాలసీ మార్గదర్శకాల్లో ఉన్న కొన్ని నిబంధనల సవరణలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన గత కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ దిశలో ,15 సంవత్సరాల లైసెన్స్ వ్యవధిలో అదే నిర్వహణ సమూహంలో ఎఫ్.ఎమ్ రేడియో లైసెన్స్‌ల ను పునర్నిర్మించడానికి 3 సంవత్సరాల విండో వ్యవధిని తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఛానల్ హోల్డింగ్స్‌పై 15% జాతీయ పరిమితిని తొలగించాలనే రేడియో పరిశ్రమ యొక్క దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్‌ను కూడా ప్రభుత్వం ఆమోదించింది . ఎఫ్.ఎమ్ రేడియో పాలసీలో ఆర్థిక అర్హత నిబంధనలను సరళీకృతం చేయడంతో, దరఖాస్తుదారు కంపెనీలు ఇప్పుడు 'అ' మరియు 'ఆ' కేటగిరీ నగరాల కోసం వేలంపాటలో పాల్గొనవచ్చు, దీని నికర విలువ ఇంతకు ముందున్న రూ. 1.5 కోట్లు కాకుండా కేవలం రూ. 1 కోటిగా నిర్ణయించబడింది.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.